## మైండ్ గేమ్‌లో నెగ్గిన వరుణ్..

భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య మెల్‌బోర్న్ వేదికగా జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఓ ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ టిమ్ డేవిడ్ మధ్య నడిచిన సరదా మైండ్ గేమ్‌లో చివరికి వరుణ్ దే పైచేయి అయింది. ఆస్ట్రేలియా ఛేదనలో 9వ ఓవర్ వేయడానికి వరుణ్ చక్రవర్తి సిద్ధమయ్యాడు.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | ఆదివారం | 02-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:272 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## ఢిల్లీ పేరు మార్చండి

- అమిత్ షా, రేఖా గుప్తాలకు బీజేపీ ఎంపీ లేఖ
- 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని లేఖలో డిమాండ్ చేసిన ఎంపీ
- దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్

న్యూఢిల్లీ,నవంబర్1,(నిజం చెప్తుతాం)
ఢిల్లీ పేరు మార్చాలని కోరుతూ బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాలా కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఢిల్లీ పేరు మార్చాలనే డిమాండ్లు ఈ మధ్య బాగా వినిపిస్తున్నాయి. ఈ నగరం పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని విశ్వహిందూ పరిషత్ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. తాజాగా ఒక ఎంపీ లేఖ రాయడం చర్చనీయాంశమైంది.



## కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని అమలు
# చేయలేదు

- ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది
- కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి

హైదరాబాద్,నవంబర్1,(నిజం చెప్తుతాం)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు, పలువురు పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన శ్రీనివాస్ నాయుడును పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిందని, ఎన్నో హామీలు ఇచ్చిందని, కానీ ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు. ఎమ్మెల్యే, మంత్రి లేదా ముఖ్యమంత్రి పదవి ఏదైనా ప్రజలు పెట్టిన భిక్ష అని ఆయన అన్నారు. అలాంటి ప్రజలను 'మీరు ఓటు వేయకుంటే ఏమీ ఇవ్వం' అని బెదిరించడమేమిటని ప్రశ్నించారు. ఈ దేశంలో ఎన్టీఆర్, ఇందిరా గాంధీలను కూడా ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. అలాంటిది ప్రజలకు మూడడుగుల రేవంత్ రెడ్డి ఎంత అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తనకు తాను చక్రవర్తిగా భావిస్తున్నారని మండిపడ్డారు.

## కాశీబుగ్గ తొక్కిసలాటపై
# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం



న్యూఢిల్లీ,నవంబర్1,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మరణించిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని, బాధితులకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

## మియాపూర్ లో ఐదంతస్తుల బిల్డింగ్‌ను
# కూల్చేస్తున్న హైడ్రా

- మియాపూర్ సర్వే నంబర్ 100లో భారీ అక్రమ కట్టడం కూల్చివేత
- సర్వే నంబర్లు మార్చి నిర్మాణం చేపట్టారని స్థానికుల ఫిర్యాదు

హైదరాబాద్,నవంబర్1,(నిజం చెప్తుతాం)
హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఐదంతస్తుల భారీ అక్రమ నిర్మాణాన్ని అధికారులు కూల్చివేస్తున్నారు. సర్వే నంబర్ 100లో నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన ఈ కట్టడంపై చర్యలు తీసుకునేందుకు హైడ్రా ప్రత్యేక బృందాలు ఈ ఉదయం రంగంలోకి దిగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు.





## తగ్గిన వాణిజ్య గ్యాస్
# సిలిండర్ ధర

- వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించిన చమురు సంస్థలు
- 19 కిలోల సిలిండర్‌పై 5 రూపాయల మేర తగ్గింపు
- హైదరాబాద్‌లో రూ.1,812.50గా ఉన్న కొత్త రేటు

న్యూఢిల్లీ,నవంబర్1,(నిజం చెప్తుతాం)
హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు స్వల్ప ఊరట కల్పించాయి. 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను 5 రూపాయల మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. సవరించిన ఈ కొత్త ధరలు నవంబర్ 1వ తేదీ నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి.

## ఏపీ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక
# ముందడుగు

**రూ.1.5 లక్షల కోట్ల స్టీల్ ప్లాంట్‌కు లైన్ క్లియర్**

అమరావతి,నవంబర్1,(నిజం చెప్తుతాం)
పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ మరో భారీ ముందడుగు వేసింది. అనకాపల్లి సమీపంలో ఆర్సెలర్ మిట్టల్ - నిప్పన్ స్టీల్స్ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు కర్మాగారానికి కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నుంచి కీలక అనుమతులు లభించాయి. రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టుకు మంత్రిత్వ శాఖకు చెందిన ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ సిఫారసు చేసింది.




## భారత్‌లో దారుణంగా వాయు కాలుష్యం

- ప్రఖ్యాత లాన్సెట్ జర్నల్ నివేదికలో వెల్లడైన సంచలన విషయాలు
- 2010తో పోలిస్తే 38 శాతం పెరిగిన కాలుష్య మరణాలు

న్యూఢిల్లీ,నవంబర్1,(నిజం చెప్తుతాం)
భారత్‌లో వాయు కాలుష్యం పెను భూతంలా మారుతూ లక్షలాది మంది ప్రాణాలను బలిగొంటోంది. ప్రభుత్వం ఎంతగా కాదన్నా దేశంలో ఇది అత్యంత తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోందని మరోసారి రుజువైంది. 2022లో ఒక్క ఏడాదిలోనే విషపూరిత గాలి కారణంగా 17 లక్షల మందికి పైగా భారతీయులు మరణించారని తాజా అధ్యయనం తేల్చింది.






## యూపీఐ జోరు..

- అక్టోబర్‌లో భారీగా పెరిగిన యూపీఐ లావాదేవీలు
- నెలలో 2070 కోట్ల లావాదేవీలతో రూ.27.28 లక్షల కోట్ల చెల్లింపులు

న్యూఢిల్లీ,నవంబర్1,(నిజం చెప్తుతాం)
దేశంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వినియోగం అప్రతిహతంగా కొనసాగుతోంది. అక్టోబర్ నెలలో యూపీఐ లావాదేవీలు మరోసారి సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి. ఈ నెలలో మొత్తం 20.70 బిలియన్ (2070 కోట్లు) లావాదేవీలు జరిగాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా శనివారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి.

## సీఎం రేవంత్ బేషరతుగా
# క్షమాపణ చెప్పాలి

- మన సైనికుల ధైర్యసాహసాలను రేవంత్ అవమానించారన్న బండి
- ఉగ్రవాదంపై మోదీ చర్యలను ప్రస్తావించిన బండి సంజయ్

హైదరాబాద్,నవంబర్1,(నిజం చెప్తుతాం)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా పాకిస్థాన్ గురించి సీఎం చేసిన వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని, సైనికుల ధైర్యసాహసాలను అవమానించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఈహెచ్ఎస్
# సదుపాయం


- యాజమాన్యం నుంచి అధికారికంగా నోటిఫికేషన్ జారీ

అమరావతి,నవంబర్1,(నిజం చెప్తుతాం)
ఏపీ ప్రజా రవాణా శాఖ (ఆర్టీసీ)లో పనిచేసి పదవీ విరమణ పొందిన, పొందనున్న ఉద్యోగులకు యాజమాన్యం శుభవార్త తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) కింద వైద్య సేవలు పొందేందుకు వీలు కల్పిస్తూ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

## అక్బర్ ఆస్థాన చిత్రకారుడి
# పెయింటింగ్‌కు కోట్లు

- మొఘలుల కాలం నాటి పెయింటింగ్‌కు రికార్డు ధర
- లండన్ వేలంలో రూ.119.49 కోట్లకు అమ్మకం


న్యూఢిల్లీ,నవంబర్1,(నిజం చెప్తుతాం)
మొఘలుల కాలం నాటి ఓ అరుదైన పెయింటింగ్ వేలంలో సంచలనం సృష్టించింది. అక్బర్ చక్రవర్తి ఆస్థానంలోని ప్రముఖ చిత్రకారుడు బసవాన్ గీసిన 'చిరుతల కుటుంబం' అనే చిత్రం లండన్‌లో జరిగిన వేలంలో ఏకంగా రూ.119.49 కోట్లకు అమ్ముడుపోయింది.



## గగనతలంలో మరింత పటిష్ఠం కానున్న భారత్

- భారీ సంఖ్యలో యూరప్ 'మిటియార్' క్షిపణుల కొనుగోలుకు ప్లాన్
- 200 కి.మీ. దూరంలోని లక్ష్యాలను ఛేదించగల శక్తిమంతమైన అస్త్రాలు

ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైన నేపథ్యంలో భారత వాయుసేన (ఐఏఎఫ్) తన పోరాట సామర్థ్యాన్ని మరింత పెంచుకోవడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా, గగనతలంలో సుదూర లక్ష్యాలను ఛేదించగల యూరప్ తయారీ 'మిటియార్' క్షిపణులను భారీ సంఖ్యలో కొనుగోలు చేయాలని నిర్ణయించింది.



# వాగ్భట యోగ అండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సుంకరి అల్వార్ దాస్ జయంతి వేడుకలు





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 1(నిజం న్యూస్) వాగ్భట యోగ అండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు సుంకరి అల్వార్ దాస్ గారి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు పెసర నిరంజన్ రెడ్డి గారు అధ్యక్షత వహించగా, వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఎలెక్ట్ గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ
"ఆరోగ్య సమాజ నిర్మాణంలో అల్వార్ దాస్ గారి సేవలు విశిష్టమైనవని, ప్రతి వాకర్ ఆయనను స్మరించుకోవడం తో పాటు ఆరోగ్యవంతమైన సమాజం కోసం విస్తృత కార్యక్రమాలు చేపట్టాలి" అని సూచించారు. నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ "అమెరికాలో ప్రారంభించబడ్డ లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్‌లకు సమానంగా మన తెలుగువాడు అల్వార్ దాస్ గారు స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అలాగే ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా సేవలందించడమే కాక, అనేక విద్యాసంస్థలు స్థాపించి విద్యా వ్యాప్తికి తోడ్పడ్డారు" అని అన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాండ్ల మధుసూదన్, మాజీ అధ్యక్షులు దొమ్మాటి సుభాష్ గార్లు మాట్లాడుతూ ၊"అల్వార్ దాస్ గారి సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయి. వారిని స్మరించుకోవడం ప్రతి వాకర్ బాధ్యత" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి గుర్రపు రామచందర్, ఎలెక్ట్ సెక్రటరీ పోశాల కన్నయ్య, అలాగే కరుణాకర్, రమేష్, నవీన్ రెడ్డి, రాంబాబు, శ్రీధర్, సాంబయ్య, శ్రీశైలం, గోపాల్, ప్రవీణ్, శేఖర్ మాస్టర్, అంజయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

**- బిల్లా కంటి సూర్యం సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్ )బయ్యారం మండల కార్యదర్శి**



బయ్యారం:నవంబర్. 01.(నిజం చెపుతాం)నవంబర్ 1 నుండి 7 వరకు అమరవీరుల సంస్మరణ సభల సందర్భంగాశనివారం బయ్యారం మండలంలో అమరవీరుల స్తూపాలపై సిపిఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఎగరవేసి అమరులకు నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి కామ్రేడ్ బిల్లా కంటి సూర్య%శీ% మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశ ప్రజల విముక్తి కోసం ఎందరో వీరాధివీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడిత తాడిత ప్రజల కోసం అర్పించారని మీరు త్యాగాలను మననం చేసుకుంటూ వారి ఆశయ సాధనలో కంకణ బద్ధులమై పోరాడాలని పిలుపునిచ్చారు అర్ధవలస అర్థ భూస్వామ్య వ్యవస్థను కూకటి వేళ్లతో పేగిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేకమంది వీరకిశోరాలు నేల రాలేరని వారి త్యాగాలు వెలకట్టలేవని నూతన సమాజం కోసం వారు చూపిన త్యాగాల బాటల్లో కునరంకితం కావాలని అన్నారు గోదావరి పరివాహక ప్రాంతంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలు సాగు చేసుకున్నారని భూస్వాముల 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు మంచి పెట్టారని అన్నారు వారి అసమాన త్యాగాలతో గోదారిలోయ నెత్తుటి సాక్షిగా సాధించి పెట్టారని గుర్తు చేశారు కామ్రేడ్ తలిమిన నాగిరెడ్డి కొల్లా వెంకయ్య కామ్రేడ్ దొరన్న రాయల సుభాష్ చంద్రబోస్ లాంటి కామ్రేడ్స్ అమరులయ్యారని అన్నారు నక్సల్ బరి శ్రీకాకుళం గోదారిలోయ పోరాటాల్లో అసువులు బాసిన అమరులకు విప్లవ జోహార్లు అర్పించారు వారి త్యాగాలని పునికి పుచ్చుకొని వారి ఆశయ సాధనలో పయనించాలని అప్పుడు మాత్రమే వారికి నిజమైన నివాళి అర్పించడం అవుతుందని అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఉమ్మ గాని సత్యం, జగ్గన్న డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య మండల నాయకులు కత్తి అశోక్ పూజల లచ్చయ్య గుర్రం పూర్ణ భక్తుల ధనంజయ మేకపోతుల శ్రీను కాశీమల్ల వెంకన్న గుడిమెట్ల శ్రీను గండు గుట్టయ్య బత్తుల కృష్ణ నారాయణరెడ్డి ఎస్ కే జానీ ,కేశ లింగయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గార్ల ఖబరస్తాన్, మైనార్టీ స్మశాన వాటిక అభివృద్ధి కొరకై నూతన కమిటీ ఎన్నిక



గార్ల, నవంబర్01, నిజం న్యూస్: – గార్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి ఖబరస్తాన్ ముస్లిం, మైనార్టీ స్మశాన వాటిక, కు భవిష్యత్తులో అభివృద్ధి గావించాలని, కబరస్థాన్ లో నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, రక్షణ , తది తర అభివృద్ధి చేయుటకు కృషి చేయాలని, స్మశాన వాటికకు తగు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఖబరస్థాన్ లో జరిగే కార్యక్రమాలను నిత్యం జయప్రదం చేయుటకు కృషి చేయాలని తీర్మానిస్తూ అక్టోబర్ శనివారం నాడు జమా మజీద్ లో నమాజ్ అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా,ఎండి రహీం ఖాన్, ఉపాధ్యక్షులు,షేక్ మౌలానా, షేక్ జబ్బార్, యాకుబ్, షేక్.అబ్జాల్ ప్రధాన కార్యదర్శి, ఎండి.షబ్బీర్ ఖాన్,సహాయ కార్యదర్శులు,పి.ఇమ్రాన్, మోహిన్,షేక్.యాకుబ్,సభ్యులు,ఎండి.జాన్ ఖాన్,ఎండి, అజార్, షారుక్ గౌరవ సభ్యులు, ఎండి.ఖదీర్, యాకుబ్ జానీ, షేక్, బుడన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ ఏర్పాటు పలువురు మైనార్టీ ప్రముఖులు, ఇతర లౌకిక వాదులు, అభినందనలు తెలిపారు.

# పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలి





**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ బ్యాంకు ఖాతా వివరాలను అందించాల**

రామగుండం నవంబర్ 1,( నిజం న్యూస్)జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వం శాఖలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో నిధులు ఏమైనా ఉన్నాయా సరి చూసుకోవాలని,దీనికి సంబంధించి పెద్దపల్లి జిల్లా కు చెందిన 4.5 కోట్ల నిధులను ఉపయోగించని ఖాతాల నుంచి ఆర్.బి.ఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని,వాటిని మళ్ళీ మన బ్యాంకు ఖాతాలలో తీసుకొని వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే శుక్రవారం నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉంటే వాటి వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వస్తువుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని,కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు.ప్రతి జిల్లా అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి,అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని,పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను విజయవంతంగా నిర్వహించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






రామగుండం నవంబర్ 1,( నిజం న్యూస్)డిసెంబర్ వరకు ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పూర్తి ఏర్పాట్లు ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని, సమావేశం మందిరంలో శనివారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో 60 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయని,వీటిలో విధులు నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులలో మెరిట్ ఆధారంగా పారదర్శకంగా టీచర్లను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు ఎంపిక చేసిన టీచర్లు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు.ప్రీ ప్రైమరీ పాఠశాలలకు వచ్చే పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే నమ్మకాన్ని టీచర్లు కల్పించాలని తెలిపారు.ప్రతి ప్రీ ప్రైమరీ స్కూల్ లో చేరే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు ఇతర పరికరాలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పిల్లలను ఆకర్షించేందుకు వీలుగా పేయింటింగ్స్ వేయడం జరుగుతుందని అన్నారు.ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, డిసెంబర్ వరకు ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పూర్తి ఏర్పాట్ల చేసేందుకు కార్యచరణ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 3 నుంచి,6 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ అధికంగా జరుగుతుందని, చిన్నతనంలో పిల్లలకు చక్కగా ప్రేమ, ఆప్యాయతలతో బోధించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.పిల్లలకు సిలబస్ సంబంధించిన అంశాలతో పాటు, మంచి విలువలు నేర్పాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఓపిక, ఉత్సాహం టీచర్లు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని అన్నారు.ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 1000 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా వాటిని విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి,అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజనేతరుల అక్రమ కట్టడాలపై అధికారుల నిర్లక్ష్యం





**- ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి**

కొత్తగూడ మండల రిపోర్టర్ నవంబర్ 1(నిజం న్యూస్)ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు ప్రభుత్వ రెవెన్యూ మరియు అటవీ భూములపై అక్రమంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా చట్టాలుఉల్లంఘించబడుతున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి ఆవేదన వ్యక్తం చేశారుశనివారం కొత్తగూడ గ్రామపంచాయతీ అవరణలో జరిగిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ, "కొత్తగూడ, గంగారం మండలాల పరిధిలోని గ్రామాల్లో 1/70 చట్టానికి, భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ నిబంధనలకు విరుద్ధంగా వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ రెవెన్యూ, ఫారెస్ట్ భూములపై ఇళ్లు కడుతున్నారు. ఇది ఆదివాసీల హక్కులపై పెద్ద దెబ్బ" అని తెలిపారు.రామస్వామి మరింతగా మాట్లాడుతూ, "ప్రభుత్వం నుంచి ఐటీడీఏ ద్వారా వచ్చిన గృహాలు ఆదివాసీలకే కేటాయించాల్సినప్పటికీ, పాలకులు 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ నాన్ ట్రైబల్స్‌కు కేటాయిస్తున్నారు. ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు చట్టాలను పక్కనబెట్టి రాజకీయ నాయకుల తొత్తులుగా వ్యవహరిస్తున్నారు" అని ఆరోపించారు.అలాగే ఆయన పేర్కొంటూ, "పీసా చట్టం 1996 ప్రకారం ఐదవ షెడ్యూల్ ప్రాంతాలకు ప్రత్యేక నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎవరూ పాటించడం లేదు. ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ నిధులు, పథకాలు ఆదివాసీలకు చేరడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో నాన్ ట్రైబల్స్ కట్టిన అక్రమ ఇళ్లను వెంటనే కూల్చివేయాలని" డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన భాస్కర్, గౌరవాధ్యక్షులు పెండకట్ల సమ్మయ్య, ఉపాధ్యక్షులు ఈక నాగేశ్వరరావు, కార్యదర్శి పెండకట్ల లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి బంగారి సారంగపాణి, కోశాధికారి భూపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో నిత్యవసర వస్తువులు అందించాలి..

**- టీఆర్ఎస్ డి పార్టీ నేతలు,డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు,ఈదునూరి నర్సింగ్ డిమాండ**

రామగుండం నవంబర్ 1,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా.. పేద ప్రజలకు రేషన్ దుకాణాల్లో.. అందిస్తున్నటువంటి సన్న బియ్యంతో పాటు,గోధుమలు, చింతపండు, కందిపప్పు,చక్కెర,మంచి నూనె,ఉప్పు,కారంపొడి మొదలగు తదితర నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా.. ప్రజలకు అందించాలని, తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ప్రకటనలో..రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో కూలీ,నాలీ చేసుకుని జీవనోపాధి పొందుతున్న పేద ప్రజలు నిత్య అవసరాల వస్తువులు కొనలేని పరిస్థితిలో.. ఉన్నందున,ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో..ఉన్నప్పుడు పేద ప్రజలకు రేషన్ షాపుల్లో నిత్యవసరాల వస్తువులను అందించిన ఆప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున,పేద ప్రజల అవసరాలను గుర్తించి రేషన్ షాపుల్లో నిత్యవసరాల వస్తువులను తక్కువ ధరకు అందించాలని ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.



# ఆర్ధిక సాయం అందజేసిన ఏజేఆర్

వలిగొండ నవంబర్ 1 (నిజం చెపుతాం)
మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన సుంకోజు ఈశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. మృతురాలు నిరుపేద కుటుంబానికి చెందినదని సమాచారం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంగా శనివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలువర్తి గ్రామ ప్రముఖులు, ఏజెఆర్ టీం సభ్యులు, మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం కార్మికులు ఉద్యమించాలి (ఏ ఐ టి యు సి)

**- తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు**




డిండి నవంబర్ 01, నిజంచెపుతాం:డిండి మండలము ఖానాపూర్ గ్రామములో నేడు జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశము నిర్వహించడము జరిగినది అని ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి సమావేశమునకు తెలంగాణా భవన నిర్మాణం కార్మిక సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేయడము జరిగిందని తెలిపారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికభవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం, సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం కార్మికులు ఉద్యమాల్ని తీవ్రతర%శీ% చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మరియు సంక్షేమ బోర్డులో ప్రమాదవశాత్తు, సహజ మరణం చెందిన క్లైమూలను ఇన్సూరెన్స్ కంపెనీలకు తాకట్టుపెట్టి న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేయడం బాధాకరమన్నారు . లేబర్ డిపార్ట్మెంట్ గుట్టు చప్పుడు కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకి బీమా పేరుతో 250 కోట్లు అప్పజెప్పడం దుర్మార్గమని ఆరోపించారు 2009 నుంచి మన రాష్ట్రంలో లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కార్మికులకు పథకాలు అందుతున్నాయి ,ఇప్పుడు ఎలాంటి కారణాలు లేకుండా భీమారంగానికి అప్ప చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు రాష్ట్రంలో 15 లక్షలకు పైగా భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులు నమోదయి ఉన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు క్లైమ్ లు భీమా కంపెనీలు అగ్రిమెంట్ వెంటనే రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తీవ్రంగా చేస్తామని తెలిపారు. వివాహ కానుక, ప్రసూతికి 50,000 సహజ మరణానికి 2 లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల పెంచాలని ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కాకుండా పాత పద్ధతిలోనే ఇవ్వాలని, తంబు విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతినే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి దేవయ్య ,జిల్లా కౌన్సిల్ సభ్యులు వేముల ప్రవీణ్ ,వేముల జైపాల్ పాల్గొన్నారు.

# మత్స్యకారులను ఆదుకోవాలి





**- ప్రభుత్వం వలలు,పుట్టిలు కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలని తాహసిల్దార్ కి వినతి**

అడవిదేవులపల్లి:నవంబర్ 01(నిజం న్యూస్)మొంథా తుఫాను ప్రభావంతో కృష్ణా నదిలో గల్లంతైన మత్స్యకారుల వలలు పుట్టీలు కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలని అన్నారు. మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సత్రశాల కృష్ణా నదిలో మొంథా తుఫాను తీవ్రంగా కొనసాగుడంతో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో కృష్ణమ్మ అలలు భారీగా ఎగిసపడడంతో కృష్ణ నదిలో చేపల వేటకు వెళ్లేందుకు వీలు కాకపోవడంతో వారు వేటకు ఉపయోగించే వలలు, పుట్టీలు కృష్ణానది అలలు ఉధృతంగా ఉండటంతో వాళ్లు అక్కడే వాటిని ఉంచగా, నదీ ప్రవాహం తగ్గిన తర్వాత నది ప్రాంతం వద్దకు వెళ్లి చూడగా నదిలో చేపల కోసం వేసిన వలలు అలాగే నది ఒడ్డున పెట్టిన వలలు,పుట్టీలు,మర బోట్లు గల్లంతయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు దేవుడు మాట్లాడుతూ అడవిదేవులపల్లి కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో చేపల వేట చేస్తూ సుమారు 25 మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నామన్నారు.ఈ ఏడాదిలో ఆగస్టు నెలలో సత్రశాల డ్యాంకు భారీగా వరద నీరు రావడంతో ఆ వరద తాకిడికి మత్స్యకారుల వలలు, పుట్టిలు కృష్ణా నదిలో గల్లంతయ్యాయని, మొంథా తుఫాను కారణంగా మరోసారి భారీగా వరదలు రావడంతో వలలు,పుట్టిలు వరద తాకిడికి గల్లంతయాయన్నారుఈ ఏడాదిలో రెండుసార్లు వలలు పుట్టిలు గల్లంతు కావడంతో మరింత ఆందోళనకు గురయ్యామన్నారు. సుమారు ఈ నష్టం విలువ దాదాపు 15 లక్షల రూపాయల వరకు ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యశాఖ అధికారులుస్పందించి,నష్టపోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూరడ పెద్ద దానయ్య, మల్లికార్జున్, చిన్నదానయ్య, అప్పారావు, సింహాద్రి, గంగరాజు, చిన్నా, మల్లయ్య, సురేష్, అంజి బాబు, రాము, గాలి రాజు పాల్గొన్నారు.

# ఖానాపూర్ భవన నిర్మాణ కార్మిక నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- అధ్యక్షులుగా తాటికొండ శ్రీను**
**- ప్రధాన కార్యదర్శి గా వేముల శ్రీను**




డిండి నవంబర్ 01 నిజంచెపుతాం:డిండి మండలము ఖానాపూర్ గ్రామ పంచాయతి భవన కార్మిక నూతన కమిటీని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగాతాటికొండ శ్రీను ఉపాధ్యక్షులుగా మాడుగుల శ్రీను తాటికొండ ఆంజనేయులు ప్రధాన కార్యదర్శిగా వేముల శ్రీను సహాయ కార్యదర్శులుగా కొమిర సైదమ్మ వేముల దుర్గమ్మ కోశాధికారిగా. కొమిర సైదులుమరో 12 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకోవడము జరిగింది అని తెలిపారు

# మానవత్వం చాటుకున్న తెలంగాణ బిక్షం

సంస్థాన్ నారాయణపురం,నవంబర్01,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కోహెడ గ్రామానికి చెందిన సాయి కుమార్ అనే వ్యక్తి పొరపాటున తన ఐ ఫోనును అంబేద్కర్ చౌరస్తా వద్ద పోగొట్టుకొన్నాడు.ఈ విషయాన్ని గమనించిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం జాగ్రత్తపరచడం జరిగినది.ఫోన్ పోగొట్టుకున్న సదరు వ్యక్తి తిరిగి అంబేద్కర్ చౌరస్తా వద్ద వెతుకులాడుతుండగా గమనించిన తెలంగాణ బిక్షం మానవతా దృక్పథంతో బాధిత వ్యక్తికి ఫోనును అందజేసారు.ఈ కార్యక్రమంలో బాకారం నాగరాజు,దూసరి వెంకటేష్ గౌడ్,విడమ్ సాయి కిషోర్ నేత,కట్ట లింగస్వామి,అచ్చిని



ప్రవీణ్ కుమార్,చిలువేరు రమేష్,తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం...

**-ఉపాధ్యక్షులుగా కొక్కొండ లింగయ్య గౌడ్,**
**- జిల్లా సహాయ కార్యదర్శిగా మారగొని శ్రీ రాంమూర్తి గౌడ్**
**- జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎరుకల వెంకటేష్ గౌడ్ నియామకం.**






తుర్కపల్లి, నవంబర్ 01(నిజం చెపుతాం) :యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీ ఎన్నికను ప్రకటించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అమరజీవి దబ్బటి చిత్తారి ప్రాంగణంలో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగో మహాసభలు సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య గౌడ్,జిల్లా ప్రదాన కార్యదర్శి బోల గాని జయ రాములు గౌడ్,ఇట్టి మహాసభలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు గార్ల సమక్షంలో మొదటగా జిల్లాలో రాష్ట్రంలో ఇటీవల వృత్తి చేస్తూ ప్రమాదాలకు గురై మరణించిన గీత కార్మికులకు వివిధ కారణాలతో మరణించిన గీత కార్మికులకు పలు ప్రమాదంలో మరణించిన ప్రజలకు మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించడం జరిగింది.తదుపరి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల ఉపన్యాసాలతో గీత కార్మికుల సమస్యలపై పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించి. సంఘం జిల్లా కార్యదర్శి మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో మన జిల్లాలో చేసిన కార్యక్రమాలను ఆందోళనను అన్ని విషయాలను నివేదిక ద్వారా మహాసభలో ప్రవేశపెట్టడం అట్టి నివేదికను మహాసభలోని ప్రతినిధులు అందరూ చదువుకొని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.తదుపరి సంఘం జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సమక్షంలో ఏకగ్రీవంగా జిల్లా కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన జిల్లా ఉపాధ్యాక్షులుగా,కొక్కొండ లింగయ్య గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శిగా,మారగొని శ్రీ రాంమూర్తి గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన ఎరుకల వెంకటేష్ గౌడ్ గార్లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో మమ్ములను జిల్లా ఉపాధ్యక్ష,జిల్లా సహాయ కార్యదర్శి,జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్న మహాసభ ప్రతినిధులకు రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని జిల్లాలో భవిష్యత్తులో జరిగే గీత కార్మిక ఉద్యమాలను వారి సమస్యలపై ఆందోళనలో పోరాటాలను ఉధృతం చేస్తామని జిల్లాలోని గీత కార్మికుల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ వారికి అందుబాటులో ఉంటూ పాలక ప్రభుత్వాల నుండి రావాల్సిన హక్కులను సంక్షేమ పథకాలను వారికి చేరేలా ప్రయత్నం చేస్తావమని తెలిపారు.. నాయకత్వానికి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లాలో భవిష్యత్తులో జరిగే గీత కార్మిక ఉద్యమాలను వారి సమస్యలపై ఆందోళనలో పోరాటాలను ఉధృతం చేస్తామని జిల్లాలోని గీత కార్మికుల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ వారికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వల రావాల్సిన హక్కులను సంక్షేమ పథకాలను వారికి చేరేలా ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు.

# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు..

కాకినాడ, నవంబర్ 1 (నిజం ప్రతినిధి): భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించడమే కాకుండా గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు భగవాన్ బిర్సా ముండా అని ట్రైనీ కలెక్టర్ మానీషా పేర్కొన్నారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ లో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని భగవాన్ బిర్సా ముండా చిత్ర పటాన్ని ట్రైనీ కలెక్టర్ మానీషా, జిల్లా ఎస్టీ సంక్షేమ, సాధికారిత అధికారి ఎన్.నాగమల్లేశ్వరరావు, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి ఇతర అధికారులు పూలమాలలతో అలంకరించారు.ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మానీషా మాట్లాడుతూ..19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్, ఝూర ండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి భగవాన్ బిర్సా ముండా సారథ్యం వహించారన్నారు. ఆయన 22 ఏళ్ల వయసులోనే బ్రిటీషర్లపై తిరుగుబాటు చేయడం ద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచారని ట్రైనీ కలెక్టర్ మానీషా కొనియాడారుఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్.నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు పురస్కరించుకుని గిరిజన సమాజ చరిత్ర, వారసత్వం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా ఈ నెల 01 నుంచి 15 వరకు ఉత్సవాలు యువతకు స్ఫూర్తినిచ్చేలా నిర్వహిస్తున్నమన్నారు. కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో “భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి జంజాతీయ గౌరవ దినోత్సవం” సందర్భంగా నవంబర్ 01 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జన్ జాతీయ గౌరవ దినోత్సవం ఉత్సవాలు %-% 2025 ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసేమన్నారు. నవంబర్ 01న భగవాన్ బిర్సా ముండా, ఇతర స్వాతంత్ర్య సమర యోధులు జ్ఞాపకార్థం మొక్కల పెంపకం కార్యక్రమం, గిరిజన స్వాతంత్య పోరాట యోధుల చిత్ర పటాలకి పూలమాలలు అలంకరణ, కార్నివాల్ ప్రారంభోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమాలలో కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్ మోహన్ గిరిజన సంక్షేమ శాఖ కార్యలయం సిబ్బంది, కలెక్టరేట్ కార్యలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిల్లాపురం శ్రీ రామలింగేశ్వర స్వామి జాతులకు ఆహ్వానం

**- కారంటోతు రమేష్ నాయక్**

సంస్థాన్ నారాయణపురం,చిల్లాపురం,నవంబర్01,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 05వ తారీకున కార్తిక పౌర్ణమి సందర్భంగా జాతరకు ఆహ్వానం పలికారు కరంటోతు రమేష్ నాయక్ స్వామి.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ అత్యంత అద్భుతమైన విశేషం ఏమనగా ఈ ఆలయం సంవత్సరంలో ఒక్క రోజు మాత్రమే భక్తుల దర్శనార్థం తెరవబడుతుంది.ఆ పవిత్రమైన రోజు కార్తీక పౌర్ణమి.సంవత్సరమంతా మూసి ఉండి,కేవలం ఒక్క రోజునే ఆలయ ద్వారాలు తెరుచుకుంటాయి.మహాద్భుతం ఏమిటంటే,ఈసారి 2025 నవంబర్ 05 తారీకు నాడు వచ్చే కార్తీక పౌర్ణమి దినం,వేయి సంవత్సరాలలో అరుదుగా సంభవించే ఒక అఖండ ఈ మహా ఘడియలో ఒక్కసారి స్వామివారిని దర్శించుకుంటే,అది వేయి సంవత్సరాల పుణ్యఫలంతో సమానం సకల పాపాలు నశించి,అఖండ శుభాలు సిద్ధిస్తాయి అని శివభక్తులంతా తండోపతండాలుగా తరలివచ్చి,జాతరలో పాల్గొని,స్వామివారిని దర్శించుకొని,పునీతులు కావాలని రమేష్ నాయక్ స్వామి,భక్తులకు పిలుపునిచ్చారు.



# 600 మందికి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం

**- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

భద్రాచలం అక్టోబర్ 31(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రంకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపు తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా రోగులు సద్వినియోగం చేసుకోవాలి.అంధత్వ నివారణకు, గిరిజన సంక్షేమం మారుమూల ప్రాంతాల్లో వైద్య సదుపాయం అందించడం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎన్.ఆర్.ఐ. వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వార్ల అధ్వర్యంలో ‘పుష్పగిరి కంటి ఆసుపత్రి’ సికింద్రాబాద్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో ఎంపికైన 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను తయారు చేయించి, రెండు బ్యాచ్లుగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించి పలువురు రోగులకు కళ్ళ అద్దాలను అందించగా, నేడు ఈ కార్యక్రమం భద్రాచలంలోని ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రంలో కొనసాగించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించినారు. పుట్టుకతో వచ్చిన సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి చికిత్సకు ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రమునకు ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని, బాధితులకు ఉచితంగా మందులు, పౌష్టికాహారం, రవాణా ఖర్చులు, పరీక్షలు ఆరోగ్యశ్రీ పథకంలో అందిస్తున్నారని ఈ అవకాశాన్ని బాధితులు ఉపయోగించుకోవాలని కోరినారు.ఈ కార్యక్రమంలో భాగంగా డా.ఎస్.ఎల్.కాంతారావు డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్, ప్రోగ్రాం ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి. పాటిల్ వారి సహకారం, అనుమతితో మరియు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ భద్రాచలం బి. రాహుల్, సహకారం కంటి శస్త్ర చికిత్సా శిబిరములు నిర్వహించినామని, ఆరోగ్యశ్రీ పథకం రక్తనిధి కేంద్రమునకు వర్తింపజేయబడిందని, వారికి ధన్యవాదాలు తెలిపినారు. 168 మారుమూల గ్రామాల నుండి పేద రోగులు హాజరై పరీక్షలు చేయించుకుని పూర్తి కంటి చూపును పొందినారని డా.ఎస్.ఎల్.కాంతారావు, తెలిపినారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు ఐఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్, వై. సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, డా॥ పి.ఎస్.ఆర్. చంద్రప్రసాద్, వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**- నేషనల్ కోఆర్డినేటర్ జన్నా స్వర్ణలత ఆధ్వర్యంలో**

**- రెండు కుటుంబాలకు చేయూత**



భద్రాచలం అక్టోబర్ 31(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కుమ్మరి కుంట్ల వీరభద్ర సఖి కుటుంబమునకు చెందిన సోదరీమణి భర్త.వారికి ఇటీవల కాలంలో షుగర్ విపరీతంగా పెరగడం వల్ల మోకాలి వరకు కాలు తీసివేయడం జరిగింది. శనివారం ఆ ఫ్యామిలీకి నిత్యవసర వస్తువులతో పాటు, పండ్లు పంపిణీ చేయడం జరిగినదిమొద్ద బై న రాములమ్మ ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగినదిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నియోజకవర్గానికి చెందిన అశ్వాపురం మండలానికి చెందిన ఈ రెండు కుటుంబాలకు సహాయం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సఖి మహిళా మండలి జాతీయ అధికార ప్రతినిధి భోగినేని వరలక్ష్మి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల సుజాత, నేషనల్ వైస్ ప్రెసిడెంట్, గైని లక్ష్మీబాయి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పెంట్యాల దీప్తి చౌదరి, నేషనల్ జాయింట్ సెక్రటరీఅడపా సత్యవతి, నేషనల్ సెక్రటరీ చిలకపత్తిని పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాల రామారావు**



బోనకల్, నవంబర్01:నిజం చెపుతాంమండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఐకేపీ ద్వారా విశ్వశాంతి గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాల రామారావు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ,సొసైటీ ల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ధాన్యంలో తేమశాతం 17 కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని,తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు.ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు,సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ,గ్రామ కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు పెద్దపోలు సైదులు,మాజీ సర్పంచ్ దామాల బాబు,పారుపల్లి నరసింహారావు, ఏలూరు రమేష్,గ్రామ దీపిక దామల పద్మ,విశ్వశాంతి గ్రూప్ అధ్యక్షురాలు సుజాత,సభ్యురాలు వంగాల నాగమణి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని సందర్శించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్



హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేలూరి చిన్న ఏసు..... తల్లాడ నవంబర్ 1 (నిజం చెప్తాం) తల్లాడ మండలం కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన భవనాన్ని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ ప్రెసిడెంట్ మరియు మీడియా మిత్రులు అందరూ కలిసి ఈరోజు సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన విషయాలు పై చర్చించడం జరిగినది మౌలిక వసతులు ఏ ఏ సందర్భాలలో యొక్క భవనాన్ని ఉపయోగించాలి అనే విషయంపై మిత్రుడు వారి యొక్క అభిప్రాయాలు తెలియజేయడం జరిగినది ఈ సందర్శన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు డాక్టర్ తేళ్లూరి చిన్న ఏసు జర్నలిస్ట్ వార్త ఖమ్మం స్టాపర్ ప్రసాద్ అన్వేషణ్ రిపోర్టర్ రవి నవ్య జ్యోతి రిపోర్టర్ బోనాసి శ్రీనివాసరావు ప్రజా ప్రశ్నా రిపోర్టర్ నరసింహారావు ప్రజా ప్రతిభ రిపోర్టర్ ప్రేమ్ అంబేద్కర్ కమిటీ మెంబర్ రమేష్ తదితరులు పాల్గొని ఈ అంశంపై చర్చించడం జరిగినది

# "జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీనే.."

**-శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా.**



శేరిలింగంపల్లి, నవంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలలో కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీ నే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేసారు. ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈరోజు 01/11/2025 న షేక్ పేట్ డివిజన్ షేక్ పేట్ గ్రామం లోని వివేకానంద నగర్ కాలనీ లో నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో తెలంగాణ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ మరియు మెదక్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పద్మా దేవేందర్ రెడ్డి మరియు ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ మరియు కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా తో కలిసి ప్రచారం చేయడం జరిగింది. ప్రచారం లో భాగంగా సాయిబాబా సునీత గోపినాథ్ ని శాలువాతో సత్కరించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా సాయిబాబా మాట్లాడుతూ " ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లో లేరు. వాళ్ళు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులను సైతం ప్రశ్నిస్తూ వెనక్కి పంపిస్తున్నారు. కచ్చితంగా ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పి తీరుతారు.అడుగడుగునా జనాలు హారతులతో మా అభ్యర్థి ని స్వాగతం పలుకుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురాబోయేది బిఆర్ఎస్ జెండా నే "అని తెలియజేశారు.

# కురుమూర్తి జాతరకి రండి తెలంగాణ సభాపతికి దేవరకద్ర ఎంఎల్ఏ జీఎంఆర్ ఆహ్వానం.

**-మారబోయిన అనిల్ కుమార్ యాదవ్.**



శేరిలింగంపల్లి, నవంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ రాష్ట్రంలో అతి పురాతన ఆలయం పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెంది దేవరకద్ర నియోజకవర్గం లో కొలువైనా కురుమూర్తి స్వామి జాతర ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రత్యేకం. స్వామి వారి అలంకరణ, ఉద్దాలు ప్రఖ్యాతి గాంచిన ఈ జాతరకు రావాలని సభాపతి కలిసి ఆహ్వానించారు దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ గత ఏడాది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం 110 కోట్లతో శంకుస్థాపన చేయగా, ఈ ఏడాది ప్రత్యేక అతిథిగా తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, సామెల్ కార్తీక్ పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ క్లైములను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**- భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు యారవశ్రీనివాస్.**



నేరేడుచర్ల, నవంబర్ 1/నిజం చెపుతాం న్యూస్:కార్మికుల పెండింగ్ క్లైములను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ అన్నారు. శనివారం నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన కార్మికుల ముఖ్య సమావేశంలో మాట్లాడుతూ. నిత్యం ఎంతో కష్టపడి పనులు చేస్తున్న కార్మికులందరూ ప్రతి సంవత్సరం సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు.ప్రభుత్వం కార్మికులకు భరోసా కల్పించాలని, సంక్షేమ బోర్డు నుండి ప్రమాద బీమా 10 లక్షలు,సాధారణ బీమా 2 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికులకు అడ్డాలలో మౌలిక వసతులు కల్పించాలని, వెల్ఫేర్ బోర్డులోని నిధులను కార్మికులకేఖర్చుచేయాలన్నారు. లేబర్ కార్యాలయాలలో అధికారులను నియమించి కార్మికులకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్, కోశాధికారి గుంజ రవీందర్, కోటేశ్వరరావు,షరీఫ్ అజయ్కుమార్,కరీముల్లా,సైదా,మట్టయ్య,నరేష్,శ్రీను,నాగమ్మ,కొండలు,కరుణాకర్, పాల్గొన్నారు.

# ఎర్రగాని నాగన్న గౌడ్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్ నగర్ నవంబర్ 1 నిజం చెపుతాం న్యూస్ టి పి సి సి మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాష ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ నిలి ఈరోజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులుఇటీవల హైదరాబాద్ నాగోల్లోని యరగాని నాగన్న నివాసం వద్ద జరిగిన దురదృష్టకర ఘటనలో సదర్ దున్నపోతు గుద్దడంతో స్వల్ప గాయాలు అయ్యాయి.హాస్పిటల్లో చేర్చగా,శస్త్రచికిత్స (ఆపరేషన్) విజయవంతంగా పూర్తి అయ్యి డిశ్చార్జ్ అయ్యి హుజూర్ నగర్ లోని ఆయన నివాసానికి వచ్చారు ఆయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి,భగవంతుని ఆశీస్సులతో పెను ప్రమాదం తప్పిందని త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా సేవలోకి అడుగు పెట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు, జక్కుల మల్లయ్య,నర్సింగ్ వెంకటేశ్వర్లు,ఎంఎ అబ్దుల్ మజీద్ భాయ్,ఎడవెల్లి వీరబాబు, బొడ్డు గోవిందరావు,పి రామ్మూర్తి,బెల్లంకొండ వెంకట్ నారాయణ,పోతుల జ్ఞానయ్య, మేళ్లచెరువు ముక్కంటి,గంజి శివ, లచ్చిమల్ల నాగేశ్వరరావు,సుదర్శన్ బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్,ఐల వెంకన్న,సప్పిడి సావిత్రి,పాశం కోటమ్మ,జహీరా బేగం,హనీఫ్ జక్కుల సుజాత,భార్గవ్,తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ దళిత ఆత్మ గౌరవ ప్రదర్శనసభకువెళ్లిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు.



నేరేడుచర్ల, నవంబర్ 1/నిజం చెపుతాం న్యూస్: హలో దళిత చలో హైదరాబాద్ ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద జరిగిన పాసవిక దాడిని ఖండిస్తూ నవంబర్ 1న చలో హైదరాబాద్ పిలిపిచ్చిన పద్మశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు శనివారం నేరేడుచర్ల మండల లోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు హైదరాబాద్ బయలుదేరడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్ ఎమ్మార్పీఎస్ పాలకవీడు మండలం ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి శ్రీకాంత్ ఎమ్మార్పీఎస్ నాయకులు వడ్లమూడి ఉపేందర్ ఉపాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య పోదుగంటి మధు శ్రీరాములు సందీప్ పాల్గొన్నారు.


# వ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు భూమిని సేకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలి

హుజూర్ నగర్ నవంబర్ 1 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ హుజూర్నగర్ పట్టణంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ అభినందనీయం.వ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు సేకరించడానికి ఉద్దేశింపబడిన భూములను తరతరాలుగా సాగు చేసుకుంటూ లావణ్య పట్టాలు పొందిన నిరుపేద రైతులు సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.ఈ భూమినే వారి జీవనాధారం. భూమిని కోల్పోతున్న రైతులల్లో కొందరు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకురాలతో సంప్రదించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు పశ్యపద్మ, కొప్పుజు సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, పొనుగుపాటి వాసుదేవరావు భూ నిర్వాసితులవుతున్న రైతులతో కలిసి ఆర్డిఓ గారితో మాట్లాడి భూమిని సేకరిస్తున్న వివరాల పై, నష్టపరిహారంపై, ఇతరత్రా విషయాలపై తెలుసుకోవడం జరిగింది.1-11-2025 న భూ నిర్వాసితులవుతున్న రైతుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. కాకి అమృత రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు వారి బాధలను వ్యక్తం చేశారు. వారు కోల్పోతున్న భూమివల్ల భవిష్యత్తు ఎంత గడ్డుగా ఉంటుందో తదితర విషయాలపై చర్చించారు. కొందరు రైతులు ఈ భూమిని పెళ్లి సందర్భంగా ఆడపిల్లలకు కేటాయించడం జరిగింది. ఈ సమావేశంలోనే భూనిర్వాసితుల కమిటీ ఏర్పడింది. కాకి అమృత రెడ్డి కన్వీనర్ గా, పోల గాని సైదులు, చెన్న గాని సైదులు కో కన్వీనర్లుగా మరో 12 మందితో కమిటీ ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు, ఏర్పడిన భూ నిర్వాసితుల కమిటీ సభ్యులు మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి న్యాయబద్ధమైన నష్టపరిహారం కోసం విన్నవించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.కంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# షేక్ సైదులు ఇంటి ఆవరణ పెరట్లో భారీగా పెరిగిన బెండకాయ చెట్ట

నేరేడుచర్ల, నవంబర్ 1 నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల పట్టణ పరిధిలోని రామాపురం రోడ్డులో షేక్ సైదులు ఇంటి ఆవరణ పెరట్లో భారీగా పెరిగిన బెండకాయ చెట్టు గత కొద్ది కాలం నుంచి పెరట్లో బెండ చెట్లను, కూరగాయల చెట్లను, రకరకాలపూలు బంతి, చామంతి, సన్నజాజి, మల్లె చెట్లను, ,పెంచటంలో షేక్ సైదులు కుటుంబ సభ్యులు కష్టపడి కావలసిన కూరగాయలను ఇంట్లోనే పండిస్తారు వారి కుటుంబ అవసరాల కోసం అన్నిరకాల కూరగాయలు ఇంట్లోనే కష్టపడి పండించుకుంటామని శనివారం తెలిపారు.తన నివాసంలో పెరిగిన బెండ చెట్లను ఆ వీధిలోని ప్రజలు కు అవసరమైన కూరగాయలు లభిస్తాయని బెండకాయలు తెలిసిన వారికి అందిస్తారని తెలిపారు బెండకాయ చెట్టును చూడటానికి ఇరుగుపొరుగువారు వచ్చి ఈ రకం బెండకాయ విత్తనాలు ఎక్కడ తెచ్చారని అడుగుతున్నారని షేక్ సైదులు కుటుంబ సభ్యులు తెలిపారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కోలాహలం గా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు.

**- రైతుల సహాయార్థం లక్షా పదహారు రూపాయల నిధుల సేకరణ.**

శేరిలింగంపల్లి,నవంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - స్థానిక త్రివేణి స్కూల్, మియాపూర్ ప్రాంగణం విద్యార్థుల కేరింతలు, కోలాహలం మధ్య పండుగ వాతావరణ%శీ% లో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ మరియు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా, డా. వీరేంద్ర చౌదరి ప్రేరణతో, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ల మండలి, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థినీ విద్యార్థులు కలిసి మహెూన్నతమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. రైతుల సహాయార్థం నిధుల సేకరణ కార్యక్రమం ద్వారా అసాధారణంగా 1,00,116 రూపాయలు సేకరించారు. నిధుల సేకరణ: త్రివేణి విద్యాసంస్థల అన్ని బ్రాంచీలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు: ప్రతి సంవత్సరం లాగే, సేకరించిన ఈ మొత్తాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని కలిసి ఆయన ద్వారా రైతులకు అందజేయనున్నట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ హితమైన వేడుక! ప్రస్తుతం



అయ్యప్ప మాలలో ఉన్న డా. వీరేంద్ర చౌదరి విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉల్లాసంగా పుచ్చకాయతో చేసిన ప్రత్యేక కేక్‌ను కోసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా.వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, రైతన్నలకు సహాయం చేయడం అనేది తమ విద్యాసంస్థ యొక్క సామాజిక బాధ్యతగా భావిస్తామని, ఈ గొప్ప సేవా యజ్ఞంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు .ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ సెంట్రల్ టీమ్, జోనల్ టీమ్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డైరెక్టర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల బోథ్ ఎన్ఎస్ఎస్ - యూనిట్ 2ఆధ్వర్యంలో ప్రత్యేక శీతాకాల శిబిరం

నేరడిగొండ నవంబర్ 01(నిజం న్యూస్, ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని పిప్పలదరి గ్రామంలోఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి శంకర్ గ్రామ మాజీ సర్పంచ్ బి శ్రీధర్ రెడ్డి , ఎం ఈ ఓ ఎండి. హుస్సేన్ టీచర్లు ప్రసాద్ , నవీన్ రెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్-%××% ప్రోగ్రాం ఆఫీసర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. శంకర్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఏడు రోజులు పిప్పలదరి గ్రామంలో విద్యార్థులు ప్రజలకు మూఢనమ్మకాల పైన మరియు పరిసరాల పరిశుభ్రత పైన, డిజిటల్ మోసాల పైన, గంజాయి వాడడం వల్ల కలిగే నష్టాల గురించి. అంటువ్యాధుల పైన, ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు చెప్పడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ బి. శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శీతాకాలం శిబిరాన్ని మా గ్రామంలో ప్రారంభించడం చాలా




సంతోషంగా ఉందని విద్యార్థులు ప్రజలతో మమేకమై ప్రజలను చైతన్యవంతులను చేయవలసిందిగా ఈ సందర్భంగా విద్యార్థులను కోరడం జరిగింది.ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నగేష్. ఏడు రోజులు నిర్వహించే కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సోనాల నవంబర్ 01,(నిజం చెపుతాం): మండలంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మాజీ రైల్వే బోర్డ్ మెంబర్ జీవీ రమణ శనివారం మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మోసం చేస్తూ అలాగే ప్రకృతినీ కూడా మోసం చేస్తూ రైతుల పరిస్థితి చాలా దయనీయ స్థితిలో ఉందనున్నారు.ఒక రైతు పంట వేస్తే దాని ఖర్చులు కూడా తన మీద పడే స్థితిలో ఉన్నాడు. దీనికి ముఖ్య కారణం ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఫసల్ బీమా రైతులకు అమలు చేసి ఉంటే ఈరోజు ఈ ప్రకృతి చేసిన నష్టానికి రైతు కొంతైనా సంతోషంగా ఉండేవారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రైతులకు నష్టపరిహారం పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి నెలలు గడుస్తున్న ఇంతవరకు కూడా ఏ ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం అందించలేదు.పసల్ బీమా అమలు చేయగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందను వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇకనైనా రైతులకు ఫసల్ బీమా అమలు చేయాలని బిజెపి పార్టీ తరపున కోరుతున్నాంలేనియెడల బిజెపి పార్టీ రైతుల తరపున తప్పకుండా పోరాడుతుందని తలిపారఅదేవిధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపులో ఇస్తున్న రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సిగ్గు లేకుండా తమ ఫోటోలను వేసుకొని మేమే ఇస్తున్నామని చెప్పుకోవడం సొమ్ము ఒకడిది సోకొకడిలా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అని పేదల ఇండ్లు అని చెప్పి పేదవారినే కాంగ్రెస్ పార్టీకి



సంబంధించిన గుత్తేదార్ తాను నిర్మిస్తున్న ఇంటి యజమానిని చెట్టుకు కట్టేసిన వైనం సోనాల మండలంలో కోట( కే)గ్రామంలో జరిగింది. ఇంత దారుణమైన పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తొందరలో గద్దె దించుతారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని మాట్లాడరు.మేము చూపినప్రతి అంశాలన్నీ తొందర్లోనే అమలు చేయాలని సోనాల మండల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరే రవీందర్, ఉపాధ్యక్షులు కచ్చకాయల హరీష్, మరియు మాజీ రైల్వే బోర్డు మెంబర్ జీవీ రమణ గారు మరియు బిజెపి నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# దేశ గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- భారత దేశ గౌరవాన్ని అవమానపరిచేలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మండి పడ్డారు.**



నవంబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఈ సందర్భంగా మీడియాకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.పాకిస్తాన్ భారత్ పై దాడి చేసినా, భారత్ ప్రతిస్పందించలేదు" అనే వ్యాఖ్యలు. భారత దేశ గౌరవాన్ని దెబ్బతీసే దుష్ప్రయత్నమే కాకుండా, మన సైనికుల త్యాగాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారుదేశం కోసం త్యాగం చేసిన వీర జవాన్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా, బాధ్యత గల స్థాయిలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రాజకీయ వేదికపై నుండి అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు ధైర్యంగా ముందడుగు వేసింది. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా, భారత సైన్యం పాకిస్తాన్ భూభాగంలో ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసి ప్రపంచానికి భారత శౌర్యాన్ని చూపించింది. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ క్షణం. ప్రపంచ దేశాలు కూడా భారత ధైర్యాన్ని ప్రశంసిస్తున్నాయి. ఈ సమయంలో దేశాన్ని, దేశ సైనికుల ఆత్మ గౌరవాన్ని అవమానించే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి కి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి వెంటనే దేశ ప్రజలతో పాటు, భారత సైనికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# “దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన”కు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

ఇచ్చోడ నవంబర్ 01,(నిజం చెపుతాం) :ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో శనివారం హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన జయప్రదం చేయడం కోసం అదిలాబాదు నుండి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు" సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై సనాతన ధర్మం కోణంలో జరిగిన పాసవిక దాడికి ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ అదిలాబాదు జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్, నాయకులు బయలుదేరిన వారిలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిక్కి దేవిదాస్ మాదిగ, తరుడి శంకర్ కడదరపు భూమన్న, ఎంఏఎఫ్ ఆశన్న, ఎంఎస్ఎఫ్ నాయకులు కడదారపు



నవీన్ మాదిగ అభిలాష్ గణేష్ నవీన్ అశోక్ రమేష్ వెంకటేష్ కళ్యాణ్ అరుణ్ తదిత రులున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు.

**- ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి బ్లాక్ మెయిల్ రాజకీయం చేస్తున్న రేవంత్ రెడ్డి**

నవంబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)23 నెలల కాంగ్రెస్ పాలనపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల.

ఛార్జ్ షీట్ కు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి ఎన్నికల్లో ఓట్లు అడగాలిబీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

సీఎం రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ అధ్యక్షతన 23 నెలల కాంగ్రెస్ పాలనపై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చారని, వాటిని నెరవేర్చక ప్రజలను మోసం చేశారని, ఇప్పుడు మళ్ళీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి



ఓటు వేయకుంటే ఉచిత బస్సు, 200 యూనిట్ల కరెంట్, రేషన్ కార్డులు, సన్న బియ్యం రద్దు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రచారంలో ప్రజలను భయబ్రాంతులకు గురి చేసిన విషయమై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ , రఘునందన్ రావు , కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ లు మల్క కొమురయ్య అంజిరెడ్డి రాష్ట్ర బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటను సకాలంలో అమ్ముకునేలా చూడాలి





**-ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**

లోకేశ్వరం,నవంబర్ 01 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్, కనకాపూర్ జోహార్ పూర్, వాస్తాపూర్ , వట్టొలి, ధర్మోర, పంచగుడి, మొల, గడ్ చందా, రాజుర , లోకేశ్వరం గ్రామలలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకేపి ) మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కోనుగోలు కేంద్రాలను ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూధాన్యం అమ్మకోవడానికి రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టామని అధికారులకు సూచించారు . ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల్ ధాన్యానికి 2389 రూపాయలు , సాధారణ రకం ధాన్యానికి 2369 రూపాయలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారుమద్దతు కనిష్ట ధర కంటే తక్కువ రేటుకు ధాన్యం కొన్నా, కొనూగోళ్ళ సమయంలో రైతులను ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, మధ్యలో దాళరులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. రైతులు శ్రమ దోపిడికి గురి కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి ధాన్యానికి తేమ 17 శాతం వచ్చేలా చూసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఎమ్మెల్యే రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, బిజెపి నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఇచ్చోడ మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్**

ఇచ్చోడ నవంబర్ 01,(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా లో గత వారం రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం ఇచ్చోడ మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సాత్ నంబర్ గ్రామం లో మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు, అందులో భాగంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ గ్రామంలో గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు చేయడం జరిగింది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరలను గుర్తించి మందులు పంపిణీ చేయడం చేశారు. అలాగే రక్తపోటు, బిపి, మధుమొహం షుగర్ వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది .గర్భిణీ స్త్రీలు సక్రమంగా తప్పకుండామందులు వాడాలని ఆయన అన్నారు. అదేవిధంగా వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్ల,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు. అలాగే దోమల ద్వారా వచ్చే



వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి , ప్రశాంత్ ,పవర్ రవీందర్,రాథోడ్ కైలాష్, సుభాష్ , తులసి, వసంత్ ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.ం

# పుష్పూర్ గ్రామస్తులు బోస్లే నారాయణ్ రావు పటేల్ నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

నవంబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) బైంసా పట్టణము లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోకేశ్వరం మండలం లోని పుష్పూర్ గ్రామస్తులు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ నీ మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామంలో ఉన్న కొన్ని సమస్యలను తెలియజేశారు భోస్లె నారాయణ్ రావు పటిల్ గ్రామస్తులకు సానుకూలంగా స్పందించి మీ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు సమకూరుస్తుందని హామీ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో లక్ష్మాన్ గంగాధర్ రాంబాబు, భోజన్న, మల్లేష్, మరోతి, మరియు మాజీ సర్పంచ్ వినోద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# శ్రీశ్రీశ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి పునఃప్రతిష్ఠ ఏర్పాట్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు




నవంబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున జరుగుతున్న ఏర్పాట్లను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సామాజిక కార్యకర్తలతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ "ఈ నెల నవంబర్ 3వ తేదీ సోమవారం నుండి నవంబర్ 7వ తేదీ శుక్రవారం వరకు వేద పండితుల ఆధ్వర్యంలో జరగనున్న శ్రీశ్రీశ్రీ అడెల్లి మహా పోచమ్మ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మండలంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అమ్మవారి దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు, నిర్మల్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అమ్మవారి కృపతో ఈ మహోత్సవం దిగ్విజయంగా పూర్తవ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్-సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుల్లోజి నరసయ్య, మాజీ ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి, దశరథ్, రాజేశ్వర్, అయిర నారాయణరెడ్డి, కురువ నవీన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పీచర మాజీ ఎంపీటీసీ





నవంబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం). లక్ష్మణచాంద మండలం పీచర గ్రామ మాజీ ఎంపీటీసీ బుర్రి భూమన్న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని బుర్రి భూమన్న తెలిపారు. భూమన్నతో పాటు మరో 50 మంది యువకులు, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి పేద కుటుంబం వరకు పార్టీ పథకాలను చేరవేయాలన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తుందని, ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చి పేదవాడి పక్షాన నిలుస్తుందని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు పెన్షన్ పెంపు, రైతులకు 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. ధనుకులే కాదు పేదవారు కూడా ఆత్మగౌరంతో సన్నబియ్యం తినాలని ఉచిత సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదల కళ్లలో ఆనందం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ్రు నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మాజీ డైరెక్టర్ గుర్రాల లింగారెడ్డి, ఆత్మ డైరెక్టర్ కిరణ్ ఠాగూర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ దిశగా ప్రభుత్వ విద్యాభివృద్ధి పలు కార్యక్రమాలు




## - ప్రభుత్వ విద్యాభివృద్ధి, రైతుల సంక్షేమం దిశగా నిర్మల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులు

నవంబర్ 1: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజంచెపుతాం)నిర్మల్ జిల్లాలో శనివారం కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కలిసి విద్యా, వ్యవసాయ రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆస్ట్రోనమీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, అటల్ థింకర్ ల్యాబ్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. విద్యతో పాటు ఆరోగ్యం, సామాజిక అవగాహన పెంపొందించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మౌలిక సదుపాయాలతో బడులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. తరువాత ఖానాపూర్ పట్టణం, పెంబి మండలం నాగపూర్ గ్రామం, కడెం మండలం లక్ష్మీసాగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా కొనుగోలు చేపట్టాలని కలెక్టర్ సూచించగా, నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. పెంబి మండలంలో కలెక్టర్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులతో చర్చించారు. ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్య, భోజనం, వసతులు ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ





## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శనివారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి డి. మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణ తోనే బీసీ రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం

## - మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం.

సోమాజిగూడ, నవంబర్ 1(నిజం చెప్తాం): బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్ సభ, రాజ్యసభ ల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో పటిష్టంగా పాస్ చేసి రాష్ట్రపతి తో ఆమోదింపజేయాలని, పార్లమెంట్ ద్వారా చేసిన చట్టాన్ని కోర్టులు ఏమి చెయ్యలేవని, అగ్రకుల పేదలకు ఇచ్చిన ఇ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో ఏమి పెట్టలేదు అని స్పష్టం చేశారు, రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీ రిజర్వేషన్లకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు, ఒకవేళ రాజ్యాంగం లోని 9 షెడ్యూల్డ్ లో పెట్టిన కోర్ట్ లు సమీక్ష చేస్తాం అని అనేక సందర్భాలలో వెల్లడించాయి, అంటే బీసీల రిజర్వేషన్లకు 9 వ షెడ్యూల్ కూడా రక్షణ ఇవ్వలేదు అనే విషయాన్ని తెలియజేస్తున్నది, కావున బీసీలకు రాజ్యాంగ సవరనే శరణ్యం అనే విషయం స్పష్టం అవుతుంది, పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీలకు మద్దతు ఇవ్వని పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బీసీలు తగిన బుద్ధి చెపుతారు అని హెచ్చరించారు, రాహుల్ గాంధీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక సభల్లో మాట్లాడం హర్షణీయం అని పేర్కొన్నారు, బీసీల రిజర్వేషన్ల బిల్లు ను పార్లమెంట్ లో బీజేపీ పెట్టడానికి సుముఖంగా లేదు, కావున బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై బీసీలకు నమ్మకం లేదు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకొని ప్రైవేట్ బిల్లును పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు, రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రతి పక్ష నేతగా బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడానికి రాహుల్ గాంధీ దగ్గరికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నుంచి అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకు వెళ్ళాలని మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దుగ్గని శ్యామల ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరగాని భిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, కాడబోయిన మల్లేష్ యాదవ్, బీసీమహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పులియగారి సరితా అంబాదాస్ ముదిరాజ్, తెలంగాణ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గౌని రాజేష్ కుమార్, తుమ్మేటి శ్రీనివాస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# నేలకొండపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

## - రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.
## - రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.
## - నెలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.



పాలేరు, నేలకొండపల్లి. నవంబర్ 01 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో డీసీఎంస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులందరు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం తో రైతులు పండించిన పంటలను అమ్మటం కోసం ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని ఆయన అన్నారు. మరియు తాలు, తేమ, అనే సాకుతో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, రైతులు పండించే ప్రతి గింజను ఐకెపి కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని, ఈ ఐకెపి కేంద్రాలను నిర్వహించువారు రైతులను ఎలాంటి ఇబ్బందులు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనకాడదని, రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, వారి కళ్ళలో ఎప్పుడు ఆనందం చూడాలని, క్వింటా ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించి, ఇంతకుముందు ఇచ్చి, ఇప్పుడు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వం మన తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏవో రాధా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి వెంకన్న, రాంబాస్కర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ కార్యదర్శి స్వామి, ఏఈఓ అరవింద్, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం చెల్లించకపోతే ఉద్యమం తప్పదు

## - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసిన బోయిన హుస్సేన్



హుజూర్నగర్ మండలం నవంబర్ 1 నిజం చెపూతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హుజూర్నగర్ మండలంలో లింగగిరి గ్రామంలో పార్టీ మండల కమిటీ సమావేశం బండి గోపి అధ్యక్షుడు నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో మండల కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి పదివేల నుండి40 వేల రూపాయలు పెట్టుబడి వస్తుంది ఈ వర్షాల వల్ల రైతులు పెట్టుబడి మొత్తం నష్టపోయి అప్పులలో కూర్కపోయినారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే వ్యవసాయ అధికారులతో రిపోర్ట్ అంచనా వేసి తెప్పించుకొని ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేసినారు కొద్దిగా నష్టం వాటిల్లిందని ఆర్థిక సాయం రాదని రైతులతో పేర్కొనడం సరైనది కాదన్నారు వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నష్టపరం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగేళ్ల వెంకట చంద్రం కొప్పుల నాగమ్మ నూకల లక్ష్మీనరసమ్మ చందాల బిక్షం షేక్ ఖాసిం సిద్దులు వెంకటయ్య వెంకటేశ్వర్లు బండి లక్ష్మి తదితరులు పాల్గొన్నారూ

# బీసీలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుంది

## - బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు ఆవేదన



హైదరాబాద్,నవంబర్1,(నిజం చెపుతాం) ఈ దేశంలో బీసీలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన మేడ్చల్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ.... ఈ దేశంలో ఇంతవరకు కుల గణన జరగలేదని, ఈ దేశంలో బీసీలకు మంత్రిత్వ శాఖ లేదని, ఈ దేశంలో జనాభా నిష్పత్తి ప్రకారం విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో మరియు రాజకీయ రిజర్వేషన్లు కల్పించబడలేదని జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో నిధులు విడుదల చేయడం లేదా ఇలా అన్ని రంగాల్లోనూ బీసీలకు తీరని అన్యాయమే జరుగుతుందని ఇకనైనా బీసీలు మేలుకొని ఐకమత్యంతో ముందుకు సాగితేనే రాజ్యాంగంలోని హక్కులను మరియు స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తామని లేకపోతే భావితరాలకు కూడా తీరని అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ రూపాల్లో ఎన్నెన్నో దారులలో ఎన్నెన్నో తీరులలో బీసీ ఉద్యమాలు జరుగుతున్నాయని, అందరూ ఒక్క తాటిపైకి వచ్చి ఐక్య ఉద్యమాలు నిర్మించడం ద్వారా బీసీలను ఉద్యమాల బాట పట్టించడం ద్వారా పాలకుల మెడలు వంచి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం మరింత ఐక్యంగా ఉద్యమించాలని బీసీల బిల్లును అడ్డుకున్న పార్టీ ఏదో అందరికీ తెలుసని అలాంటి పార్టీకి భారతదేశంలో నూకలు చెల్లే విధంగా ఆ పార్టీ నుంచి ఎస్సీ, ఎస్టీ బీసీ లు బయటకు రావాలని ఆయన కోరారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ ప్రమీల రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్నాటి యాదయ్య బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాపు రాజు ప్రధాన కార్యదర్శి కృష్ణ సురా వెంకటయ్య, డి జంగయ్య యాదయ్య గౌడ్, మనోజ్ చారి నరసమ్మ పాల్గొన్నారు

# చలో హైదరాబాద్ మాదిగల ఆత్మగౌరవ

ఊర్కొండ న్యూస్ నిజం చెపుతాం మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 1 తేదీన హైదరాబాదులో హాలో మాదిగ చలో మాదిగలహైదరాబాద్ మాదిగల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ బషీర్బాగులోని బాబు జగజీవన్ రావు విగ్రహం నుండి సెక్రటేరియట్ పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు దళితుల ఆత్మగౌరవ ర్యాలీకీ ఊర్కొండ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ధార రాధాకృష్ణ ఆధ్వర్యంలో బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వీరస్వామి మాదిగ కొమ్ము శ్రీనివాసులు ముచ్చర్లపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దార రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణయ్య మాదిగ రాములు మాదిగ జంగయ్య మాదిగ భీష్మ మాదిగ. ఎం



ఎస్ ఎఫ్ నాయకులు కిరణ్ మాదిగ నాగరాజు మాదిగ శివ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెపుతాం నవంబర్01నిజాంసాగర్ మండల కేంద్రంలో శనివారం రోజున జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు మరియు నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రజాపక్ష నాయకుడు ఏలి మల్లికార్జున్ చేతుల మీదుగా నిజాంసాగర్ మండలంలోని మల్లూరు తాండ గ్రామానికి చెందిన లబ్ధిదారుడు ధరావత్ విట్టల్ కి ముఖ్యమంత్రి సీఎం సహాయ నిధి చెక్కును అధ్యక్షులు మల్లికార్జున్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో చెక్కును అందజేశారు ప్రజల కష్టాలు అవసరాలను గుర్తించి ప్రభుత్వ సహాయం అందించే విషయంలో ఎల్లప్పుడూ ముందుండి నడిచే నాయకుడు ప్రజల నాయకుడు ఏలే మల్లికార్జున్ ప్రజలకు చెరువుగా ఉంటూ ప్రతి సమస్యను తనదైన శైలిలో



పరిష్కరిస్తారు మరియు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# మియాపూర్లో హైడ్రా కూల్చివేతలు...

శేరిలింగంపల్లి, నవంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో అక్రమ నిర్మాణాల పై హైడ్రా ఫోకస్ పెట్టింది. 100 సర్వే నెంబర్ లో భారీగా నిర్మించిన అక్రమ భవనాల పై ఏచ్ ఏం డి ఏ ఆధ్వర్యంలో కూల్చివేతలు ప్రారంభించింది. ఫెన్సింగ్ తొలగించి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. స్థలంలో భారీగా హైడ్రా సిబ్బంది, పోలీసులు మోహరించారు. అమీన్పూర్ మున్సిపాలిటీ 307,308 సర్వే నంబర్లకు తీసుకున్న అనుమతులను దుర్వినియోగం చేశారని అధికారులు గుర్తించారు.



# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు

**- అదనపు జిల్లా వైద్య అధికారి డాక్టర్ పాపారావు, డాక్టర్ వి . విజయలక్ష్మిలు**

షాద్ నగర్ నవంబర్ 1(నిజం చెపుతాం): షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ.సి.టి.సి (ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్) ను, క్షయ పరీక్ష ల్యాబ్ ను, జనరల్ ల్యాబ్ ను మరియు పిపీ యూనిట్ ను , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఐసిటిసి సెంటర్లో, జనరల్ పేషెంట్ల పరీక్ష రిజిస్టర్ ను మరియు గర్భవతులకు నిర్వహించే పరీక్ష యొక్క రిజిస్టర్ ను , పరిశీలించారు. క్షయ వ్యాధి ల్యాబ్ లో నిర్వహించే పరీక్షలను పరిశీలించి, క్షయ వ్యాధి సూపర్వైజర్ యొక్క రిజిస్టర్ ను పరిశీలించి , రిజిస్టర్లో అందరి పేషంట్ల యొక్క వివరాలను ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని హెచ్చరించారు. క్షయ వ్యాధినీ పరిశీలించే ల్యాబ్ లోని రిజిస్టర్లను, ప్రతి వారము పరిశీలించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మికు తెలియజేశారు. తదుపరి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని జనరల్ ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించి సిబ్బందిని మెచ్చుకున్నారు. తదుపరి పి.పి యూనిట్



యొక్క సిబ్బందితో మాట్లాడుతూ వారి విధి నిర్వహణలో నిర్వహించే ప్రోగ్రామ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఔట్రిచ్ ఏరియాలో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, ఐ సి టి సి కౌన్సిలర్ శ్యాంసుందర్, క్షయ వ్యాధి సూపర్వైజర్లు షఫీ, రవికుమార్ , ల్యాబ్ టెక్నీషియన్ సలాం ఖాన్, మరియు పి.పి యూనిట్ సిబ్బంది స్టాఫ్ నర్స్ వినీత, రవి కుమార్ మరియు ఆశాలు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీ బైపాస్ లో గల ఆశియాన చౌరస్తా నందు బస్సులు నిలుపుటకై వినతి పత్రం

**- ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించిన గణేష్ నగర్ సేవా సమితి సభ్యులు**

షాద్ నగర్ నవంబర్ 1 (నిజం చెపుతాం)బీ రాత్రి తొమ్మిది గంటలు దాటిందంటే హైదరాబాద్ నుండి షాద్ నగర్ పట్టణానికి రావడానికి ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందన్న విషయం షాద్ నగర్ వాసులకు విధితమే. బైపాస్ రోడ్డు ఏర్పడినప్పటి నుండి వివిధ డిపోలకు సంబంధించిన బస్సులు బైపాస్ నుండి పయనిస్తుండడమే ఒక ముఖ్య కారణం కాగా షాద్ నగర్ పట్టణం నుండి కొన్ని వందల మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, వృద్ధులు హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాలకు ప్రతినిత్యం ప్రయాణం చేస్తూ ఉండడం, రోజురోజుకి పట్టణంలో జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని మరియు అతిపెద్ద మున్సిపాలిటీగా మారుతున్న షాద్ నగర్ పట్టణ అవసరాలను గుర్తించి కేశంపేట చౌరస్తా వద్దనే కాక ఆశియానా చౌరస్తా వద్ద కూడా బస్సులు నిలవాలని గణేష్ నగర్ సేవా సమితి సభ్యులు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. హైదరాబాద్ చటాన్ పల్లి బై పాస్ మీదుగా రోజు మహబూబ్ నగర్, గద్వాల, వనపర్తి, నారాయణపేట్, రాయిచూర్ మరియు వివిద ప్రాంతాలకు ఎక్స్ ప్రెస్ మరియు



డీలక్స్ బస్సులు వెళ్తున్నా ఎంత అడిగిన ఆశియాన చౌరస్తా నందు ఆపకుండా కేశంపేట్ చౌరస్తా రోడ్డు నందు అపుతున్నారు. ఇంత పెద్ద షాద్ నగర్ మున్సిపాలిటీకి ఒక చోట మాత్రమే బస్ స్టాప్ ఉండడము సమంజసము కాదని, రాత్రి 9 గంటలు దాటిన తర్వాత షాద్నగర్ పట్టణానికి రావడానికి ఇబ్బంది కలగకుండా ఆశియానా చౌరస్తా వద్ద బస్సులు ఆపడం వలన ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గణేష్ నగర్ సేవాసమితి అధ్యక్షుడు మల్లె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ రెడ్డి, శ్రీహరి, ట్రెజరర్ పాత్లావత్ రాము, డి. వెంకటేశ్వర రావు,నెమలి శ్రీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మైండ్ గేమ్‌లో నెగ్గిన వరుణ్.. మ్యాచ్‌లో గెలిచిన ఆసీస్

భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య మెల్‌బోర్న్ వేదికగా జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఓ ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ టిమ్ డేవిడ్ మధ్య నడిచిన సరదా మైండ్ గేమ్‌లో చివరికి వరుణ్ దే పైచేయి అయింది. ఆస్ట్రేలియా ఛేదనలో 9వ ఓవర్ వేయడానికి వరుణ్ చక్రవర్తి సిద్ధమయ్యాడు. రెండో బంతిని వేసేందుకు రనప్ పూర్తిచేసే సమయంలో బ్యాటర్ టిమ్ డేవిడ్ క్రీజు నుంచి పక్కకు తప్పుకున్నాడు. దీనికి ప్రతిగా వరుణ్ కూడా తన రనప్‌ను పూర్తి చేసి బంతి వేయకుండా వెనక్కి వెళ్లిపోయాడు.

# అమరవీరుల త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

**- న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్**

తిరుమలాయపాలెం నవంబర్ 1 నిజం చెబుతాం న్యూస్,,సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి బచ్చోడు అమరవీరుడు గట్టిగండ్ల వెంకన్న స్థూపం వద్ద నివాళులు అర్పించటం జరిగింది ఈ సందర్భంగా మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ భూమి భుక్తి పేద ప్రజల విముక్తి కోసం పోరాడి అమరులైన అమరవీరులు అజేయులు ని వారి త్యాగం వృధా కాదని దోపిడీ పాలకవర్గాలు పేద ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను బూటకపు ఎనకుంటల్లో హతమార్చినంత మాత్రాన విప్లవ%శీ% అంతం కాదని దేశంలో దోపిడీ ఉన్నంతవరకు ప్రజా పోరాటాలు వర్ధిల్లుతాయని వారు అన్నారు. ప్రజా పోరాటాలను పాలకులు అనిచి వేయాలని కుట్ర చేసినప్పుడు ప్రజలు సాయుధ తిరుగుబాటు దారి ఎంచుకోక తప్పదని వారు అన్నారు వేలాది వీరులను ప్రభుత్వాలు బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేసినంత మాత్రాన విప్లవోద్యమం పురోగమించటం తథ్యం అన్నారు నేడు బిజెపి మతత్వ ప్రభుత్వం ప్రజాస్వామ్యకు హక్కులను ప్రశ్నించే గొంతుకను పోరాడే ఉద్యమాలను ఉక్కుపాదంతో ఆనిషి వేస్తుందని కావున పేద





ప్రజలు ఒకే ఏజెండా మీదకి రావలసిన అవసరం ఉందని విప్లవకారులు అమరవీరుల ఆశయ లక్ష్యం కోసం ఒకే వేదిక మీదికి రావలసిన అవసరం నేటి పరిస్థితులు తెలియజేస్తున్నాయని వారు అన్నారు పేద ప్రజల రాజ్యమే లక్ష్యంగా విప్లవకారులు ఐక్యం కావలసిన అవశ్యకత నేడు ఉందని అన్నారు అమరవీరుల ఆశయ సాధన కోసం మనమందరం కంకణ బద్ధులమై ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అలా ఉద్యమించినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి గ్రామ కార్యదర్శి ఆదెపు నగేష్,కోటయ్య,వంగూరు రవి రాంబాబు, వీరయ్య, లెనిన్ బద్రి తదితరులు పాల్గొన్నారు

# నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

వెన్నుపూసల సీతారాములు.ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో 02-11-2025 న ఆదివారం రోజున పాలేరు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, పొద్దు పొడుపు, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలం



అరెగూడెం గ్రామంలో సాయంత్రం 04-20 గంటలకు మొంథా తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల చైర్మన్ లు, డైరెక్టర్ లు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు పొంగులేటి శ్రీనన్నా అభిమానులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు, పాల్గొనగలరని మనవి.

# తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన స్కోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి

**- సంస్థ నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలపై వినతి పత్రం అందజేత**

చౌటుప్పల్,నవంబర్01(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల తహసిల్దార్ వీరాబాయిని శనివారం స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ బి.నరసింహా రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.స్కోప్ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న అనేక సామాజిక కార్యక్రమాలపై శనివారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా బి.నరసింహ రాజు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో బాల్యవివాహాలు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,డ్రాప్ అవుట్ విద్యార్థులను పాఠశాలలలో చేర్చడం వంటి అంశాలపై జరుగుతున్న అవగాహన కార్యక్రమాల వివరాలను తహసిల్దార్ కె.వీరాభాయి కు వివరించారు.ప్రజలలో చైతన్యం కల్పించే దిశగా స్కోప్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రవేట్ పాఠశాలతో పాటు మండల



కేంద్రాలలో కొనసాగుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తహసిల్దార్ బాల్య వివాహాలు,బాల కార్మిక నిర్మూలన,విద్యార్థుల స్కూల్లో చేర్పించడం వంటి అంశాలలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజ స్థాపనే విజిలెన్స్ లక్ష్యం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 01(నిజం చెపుతాం) నీతి,నిజాయితితో పాటు అత్యున్నత ప్రమాణాలు కాపాడుటకు విజిలెన్స్ వ్యవస్థ కృషి చేస్తుందని, అవినీతి రహిత సమాజ స్థాపనే విజిలెన్స్ లక్ష్యం అని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ అన్నారు.విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి





పారదర్శకతతో,అధికారులు వృత్తి నిబద్దతతో పనిచేయాలని,ఆర్థిక నేరస్థుల ఆగడాలను అరికట్టడానికి విజిలెన్స్ వ్యవస్థ ఆవశ్యకత ను గుర్తించి 2003 సంవత్సరంలో పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టి విజిలెన్స్ వ్యవస్థకు చట్టబద్ధత కల్పించారని ఆయన అన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ను (సివిసి -2003 యాక్ట్ ప్రకారం) ప్రధానమంత్రి, మరియు పార్లమెంటు సభ్యుల సూచనలమేరకు భారత రాష్ట్రపతి,సి వి సి కమిటీ నియామకం జరుపుతారని ఆయన అన్నారు. దేశంలోని ప్రతి రాష్ట్రంలో స్టేట్ విజిలెన్స్ కమిషన్,జిల్లా,డివిజన్, మండల స్థాయిలో విజిలెన్స్ కమిటీ లను ఏర్పాటు చేసి

సందర్భంగా విజిలెన్స్ వారోత్సవాలు జరుపుకుంటున్నామని ఆయన అన్నారు.1999 నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ చివరి వారం (27) మొదలుకొని నవంబర్ (2) మొదటి వారం వరకు విజిలెన్స్ వారోత్సవాలు జరుపుకుంటామని ఆయన తెలిపారు.భారత దేశంలోని పాలకులు,రాజకీయ నాయకులు అవినీతి,అక్రమాలు జరుగకుండా చూస్తారని ఆయన అన్నారు. వినియోగదారుల సంఘాలకు విజిలెన్స్ వ్యవస్థ భాగస్వామ్యం ఉందని,విజిలెన్స్ వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని,విజిలెన్స్ వ్యవస్థ పై విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సహకరించండి

సంస్థాన్ నారాయణపురం,నవంబర్01,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్థానిక ఎంపీడీవో ప్రమోద్ కుమార్,ఎస్ఐ జె జగన్,డిటి,ఆర్ఐ,ఎంపీఓ,ల ఆధ్వర్యంలో స్థానిక ఇటుక బట్టి వ్యాపారులు,సిమెంట్ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇటుక,కంకర,సిమెంటు,స్టీల్,ను సరసమైన ధరలకు విక్రయించాల్సిందిగా తెలియజేశారు.ఎట్టి పరిస్థితులలోనూ ఎక్కువ రేట్లు వారి నుంచి వసూలు చేయరాదు అని వ్యాపారస్తులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వ్యక్తులు పేదవారు కావడంతో వారికి పూర్తిగా సహకారించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇటుక బట్టిల యజమానులు,సిమెంటు,కంకర,విక్రయదారులు,తదితరులు,పాల్గొన్నారు.



# సమిష్టి శివ నామ స్మరణ కరపత్రం ఆవిష్కరణ





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 01(నిజం చెపుతాం) ఈ నెల 5న బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని సాయంత్రం 7.15 నిమిషాల నుండి 7.30 నిమిషాల వరకు 15 నిమిషాల వరకు సమిష్టి శివ నామస్మరణ చేయాలని సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు దేవరకొండ నర్సింహ చారి పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు బ్రహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి రామగిరి కోటేశ్వర శర్మ అయ్యప్ప గురుస్వామి సాధు ఉపేందర్ స్వామి లు పిలుపునిచ్చారు వేదబ్రహ్మణులు ఆధ్యాత్మిక గురువులు బ్రాహ్మణులు విశ్వబ్రాహ్మణ పురోహితుల సలహా మేరకు చేపడుతున్న ఇట్టి కార్యక్రమము లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్తీక మాసం సందర్భంగా శివకేశవుల భువి పైన సంచరిస్తున్న సమయంలో సమిష్టి శివనామ స్మరణ చేసి స్వామి వారి అనుగ్రహం పొందాలని కరపత్ర ఆవిష్కరణలో కోరారు, ఆ రోజున సూచించిన సమయానికి ఎక్కడి వారు అక్కడే ఉండి ఇంటి పనులు వ్యాపార పనులు ఇతర రంగాలలో అందరు పదిహేను నిమిషాల సమయం పాటు శివ నామస్మరణ చేయండి అని వారు కోరారు. ఈ కార్యక్రమములో కప్పగంతుల నాగరాజు శర్మ,బిస్మ శర్మ,ప్రవీణ్ శర్మ,చెన్న మహేష్,గురుస్వామి, కళ్యా నాగరాజు,పోట్నాక్ రాహుల్,కరిపే మనీష్,ఎర్రోజు ప్రవీణ్, చారి,బారి ఎత్తున శివస్వాములు అయ్యప్ప స్వాములు పాల్గొని కరపత్రం ఆవిష్కరించారు.

# బీర్ల ఫౌండేషన్ సహకారంతో బియ్యం అందజేత

ఆలేరు,నవంబర్ 1 (నిజం చెపుతాం) ఆలేరు మున్సిపల్ రెండో వార్డ్ పరిధిలోని సోమరాజుగూడెం కాలనికి చేసిన పర్రె రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని స్థానిక నాయకులు పరామర్శించారు.ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి మరియు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం నుఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీర్ల యువసేన నాయకులు పర్రె రమేష్ కర్రె అజయ్,అందె అఖిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వానరాసి మార్క్, మోతే వెంకటేష్,గ్యార సిద్ధులు,పర్రె రాజు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

భూదాన్ పోచంపల్లి,నవంబర్ 01 (నిజం చెపుతాం):- మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన వంగూరి నాగేష్ (38) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.మృతుడు నిరుపేద కుటుంబానికి చెందినవాడు అని సమాచారం తెలిసిన వెంటనే మాజీ సర్పంచ్ పకీరు లావణ్య దేవేందర్ రెడ్డి 5000 వేల రూపాయలు మరియు వాకిటి జంగారెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా శనివారం అందజేయడం జరిగింది.మృతుని నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల శ్రీనివాస్ రెడ్డి,గొంగిడి వెంకట్ రెడ్డి,నాంపల్లి కృష్ణారెడ్డి,మునుకుట్ల మల్లేష్ గౌడ్,వంగూరి స్వామి మల్లేష్,దోసపాటి



కృష్ణ అంజయ్య,కొయ్యడ బాలరాజు,కందుకూరి సైదులు కిషన్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల అవసరాలు తీర్చే విధంగా పని చేస్తా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి





సంస్థాన్ నారాయణపురం,సర్వేలు,నవంబర్05,(తెలంగాణ గళం):సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ నుండి చౌటుప్పల్ వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా గుంతల మయంగా మారడం వల్ల మేజర్ గ్రామ పంచాయతీ కావడంతో పాటు గ్రామంలో దేశంలోనే మొట్ట మొదటి గురుకుల పాఠశాల ఉండటం వల్ల రద్దీ పెరగడంతో వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అని గ్రామ ప్రజలు చలమల్ల కృష్ణ రెడ్డి,దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే వారు సానుకూలంగా స్పందించి అత్య అవసరం ఉన్న చోట చెరువు గ్రామం వరకు డోజర్ పెట్టి గుంతల మయంగ మారిన రోడ్డుకు ఇరువైపుల మరమత్తులు చేయించారు.ఈ కార్యక్రమంలో చలమల్ల యువసేన అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం శ్రీరామోజు హరికుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ నర్సింహ్మా,పగిళ్ల శీను,ఎల్లంకి నరసింహ పగిళ్ల కృష్ణ,ఎల్లంకి జంగయ్య,నలరాజు మహేష్,వడ్డేపల్లి రాజు,చిలుక రాజు అనిల్,బోయ అనిల్,సుర్గి భాస్కర్,తదితరులు,పాల్గొన్నారు .

# మొంథా తుఫాన్ ఫైటర్లకు సీఎం అభినందనలు

కాకినాడ, నవంబర్ 1 (నిజం ప్రతినిధి): మొంథా తుఫాన్ సమయంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి గాను రాష్ట్ర ప్రభుత్వం తరఫున శనివారం ఉదయం సీఎం క్యాంపు కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పాల్గొని, సైక్లోన్ మొంథా ఫైటర్లకు సర్టిఫికేట్లు, మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కూడా మొంథా ఫైటర్‌గా గౌరవం పొందారు. తుఫాన్ సమయంలో చేసిన సమన్వయక చర్యలు, ప్రజా సేవా కార్యక్రమాల పట్ల ఆయన చూపిన కృషిని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు.




# వరుణ్ చక్రవర్తి, టిమ్ డేవిడ్ మధ్య సరదా మైండ్ గేమ్

భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య మెల్‌బోర్న్ వేదికగా జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఓ ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ టిమ్ డేవిడ్ మధ్య నడిచిన సరదా మైండ్ గేమ్‌లో చివరికి వరుణ్ దే పైచేయి అయింది.ఆస్ట్రేలియా ఛేదనలో 9వ ఓవర్ వేయడానికి వరుణ్ చక్రవర్తి సిద్ధమయ్యాడు. రెండో బంతిని వేసేందుకు రనప్ పూర్తిచేసే సమయంలో బ్యాటర్ టిమ్ డేవిడ్ క్రీజు నుంచి పక్కకు తప్పుకున్నాడు. దీనికి ప్రతిగా వరుణ్ కూడా తన రనప్‌ను పూర్తి చేసి బంతి వేయకుండా వెనక్కి వెళ్లిపోయాడు. ఈ ఘటన చూసి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నవ్వు ఆపుకోలేకపోయాడు.

# ప్లాస్టిక్ పై ప్రజలకు అవగాహన కల్పించిన మోహన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు...







కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ 1 (నిజం ప్రతినిధి): ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో మోహన్ కాన్వెంట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల వచ్చే వ్యాధుల గురించి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మోహన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రాంబాబు ఎన్ ఎస్ ఎస్ పి ఓ కే వెంకటరమణ పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్**

**- స్కాలర్షిప్లు విడుదల చేయాలని తొర్రూర్ లో భిక్షాటన చేస్తూ నిరసన**




తొర్రూరు టౌన్ నవంబర్ 01( నిజం చెప్పుతాం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్ డిమాండ్ చేశారు .చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బిక్షాటన చేస్తూ, నిరసన వ్యక్తం చేశారు .. ఈ సందర్భంగా ఏండి అమీర్ మాట్లాడుతూ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.. ప్రజా పాలనలో చదువుకోడానికి నిద్ర లేక బిగ్ షాట్ అనేది దిక్కుని మండిపడ్డారు ...పెండింగ్ లో స్కాలర్షిప్ మరియు రిటంబర్స్ మెంట్ ఉండడంవల్ల పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు.. ప్రైవేట్ కళాశాలలో స్కాలర్షిప్లు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థుల దగ్గర నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.. లేనియెడల రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే విధంగా విద్యార్థులు వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మహేష్, సహాయ కార్యదర్శి సాయి, మండల కమిటీ సభ్యులు యశ్వంత్,అభి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికలకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి



**-జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్)నవంబర్ 1:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి డిసెంబరు 1 వరకు నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలను జరపాలని శనివారం డిడబ్ల్యూ ఓ మల్లేశ్వరి తెలిపారు. బాల బాలికలకు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, వంటి కార్యక్రమాల పైన నెల రోజులు జిల్లాలోని ప్రతి గ్రామం, మండలంలో అవగాహన కార్యక్రమాలను పాఠశాల కళాశాలలో నిర్వహించాలని ఆ శాఖ పరిధిలో పనిచేస్తున్న డిసిపియు, సఖి, మహిళా సాధికారికత కేంద్రం విభాగాలు కలిసి నిర్వహించాలని డిడబ్ల్యూ ఓ తెలియజేయడం జరిగింది. బాల్యవివాహరహిత జిల్లాగా రూపుదిద్దడమే ధ్యేయంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అనూష , గాయత్రి , కళావతి, మమత, తిరుపతి, సోషల్ కుమార్, ప్రవీను, రామ్ చరణ్, సాయిరాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# శివారు కాలనీలకు సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజిలు సమస్యలు వెంటనే పరిష్కరించాలి





**- సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్**

మహబూబాబాద్, నవంబర్, 01, టౌన్ రిపోర్టు (నిజం న్యూస్ )శనివారం రోజు మహబూబాబాద్ పట్టణంలో మొ%శీ%థాన్ తుపాను ప్రభావిత పాలు కాలనీ ప్రాంతంలో సిపిఎం పట్టణ కమిటీ బృందం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఒన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ పార్టీ పట్టణం కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్టూ టౌన్ ఏరియా కార్యదర్శి సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ రాష్టంలో మొ%శీ%థాన్ ప్రభావంతో మహబూబాబాద్ పట్టణంలో భారీ వరదలతో పట్టణంలోని మెన్ రోడ్ల తోపాటు శివారు కాలనీలు జలమయం అయి ప్రజలకు నడవటానికి రోడ్లు భారీ వరద నీళ్లతో కొట్టుకోపోయి బురద నీళ్లతో నిండిపోయి ప్రజల చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు చెరువులు కుంటలు తెగి భారీ వరదలు ఇండ్లను ముంచేసినాయి చాలా ఇండ్లు కూలిపోయి సైడ్ డ్రైనేజిలు కొట్టుకోపోయాయని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటన్నే వరద నష్ట అంచనా వేసి నివేదికలు ప్రభుత్వాలకు అందించాలని కోరారు రాష్ట ప్రభుత్వం గౌరవ ఎమ్మెల్యే డా.. మురళి నాయక్ చోరువా తీసుకొని మహబూబాబాద్ కు వచ్చిన 59 66 కోట్లతో సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజిలు ఇందిరామ్మా ఇండ్లు కరెంట్ స్థంబాలు వెంటన్నే వేర్పాటు చేయాలనీ అలాగే రైతులకు పంట నష్ట పరిహారం ప్రజలను అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో శాల కార్యదర్శి లు కాలనీ ల ప్రజలు పాల్గొన్నారు.

# బయ్యారం జూనియర్ కళాశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

బయ్యారం:నవంబర్01 (నిజం చెపుతాం)బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టాలు,యాంటీ ర్యాగింగ్, అమ్మాయిల వేధింపుల వలన కలిగే నష్టాలు గురించి బయ్యారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్ఐ మైబుభి పాల్గొని మాట్లాడుతూ కళాశాలలోనీ విద్యార్థులతో ఫోక్సో చట్టం గురించి దానివల్ల కలిగే నష్టాలు,ర్యాగింగ్ వల్ల కలిగే ఇబ్బందుల గురించి,బాలికల వేధింపుల వలన కలిగే నష్టాల గురించి విద్యార్థులు అవగాహనా కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజమణి,పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# విప్లవం ద్వారానే సమ సమాజ స్థాపన

**-నందగిరి వెంకటేశ్వర్లు,ఊకే పద్మ.**



బయ్యారం:నవంబర్01.(నిజం చెపుతాం)నూతన ప్రజాస్వామ్య విప్లవం ద్వారానే సమ సమాజం ఏర్పడుతుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,ఊకే పద్మ అన్నారు.నవంబర్ 1 నుండి 9 వరకు జరిగే అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బయ్యారం మండల కేంద్రంలో గడ్డం వెంకట్రామయ్య కుమారుడు గడ్డం వైజేశ్వరరావు,కాచనపల్లి స్తూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులు స్థూపం వద్ద తుడుం వీరభద్రం,తుడుం రామన్న స్మరక స్థూపం వద్ద పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకే పద్మలు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,ఊకే పద్మ మాట్లాడుతూ నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతనికై కొనసాగుతున్న గోదావరిలోయ ప్రతిఘటన పోరాటంలో అనేకమంది విప్లవ వీర కిశోరాలు తమవేడి నెత్తురును చిందించిరాజ్యహింస పోలీస్ నిర్బంధం బూటకపు ఎన్కౌంటర్లలో అమరులై ఎర్రజెండాకు మరింత ఎరుపు రంగు నూద్దరిని అన్నారు.ఆదివాసి గిరిజన పేద ప్రజల విముక్తి కోసం గత 50 సంవత్సరాల నుండి అసమాన త్యాగాలు చేస్తూ పోడు భూముల పోరాటాలు,ఫారెస్ట్ దోపిడీ దౌర్జన్యాలకు,పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించి ప్రజల పక్షాన నిలిచారని వారు కొనియాడారు.ఏజెన్సీ ప్రాంతాలలో రోడ్లు,మంచినీటి సౌకర్యం,చెరువులు, కుంటలు,బడులు,గ్రామాలలో వీధి రోడ్లు,విద్యుత్ సౌకర్యం వంటి అభివృద్ధి పనులను చేసి నిస్వార్ధ సుపరిపాలనను అందించిన చరిత్ర సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి ఉంది.అంతే కాకుండా ప్రజలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన చరిత్ర న్యూడెమోక్రసీ పార్టీకి ఉందని, ఆ క్రమంలో ఎంతోమంది వీరులు రక్తర్పణ చేశారనిఈ ప్రాంతంలో దొరన్న,ఎల్లన్న,బాటన్న,కోటన్న, నంబూరి సీతారామారావు,సుసేనా, తుడుం రామన్న,రామ గుండాల అమరవీరులు,ఇర్సులాపురం అమరవీరులు,వేములపల్లి వెంకటప్పయ్య,గడ్డం నర్సయ్య,తమ్మిశెట్టి కమలక్క, బిళ్ళకంటి చంద్రన్న,నేతకాని రామన్న, నెమలి రాంబాబు,రాత్తారపు రాంబాబు లాంటి వారు పేద ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారన్నారు.ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను గ్రహించి ప్రజల హక్కుల కోసం దోపిడి అసమానతలు లేని నూతన సమాజం కోసం జరుగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలకు బాసటగా నిలిచి అమరులు చూపిన బాటల్లో పయనించాలి.అదే అమరవీరులకు మనం అర్పించే నిజమైన నివాళి అని వారన్నారు.ఈ కార్యక్రమంలో దొరన్న కుటుంబ సభ్యులు,తుడుం వీరభద్రం,చింతా వెంకన్న,నేతకాని రాకేష్,మింగు భగవాన్,ఏపూరి వీరభద్రం,గుండెబోయిన లింగమల్లు, దొడ్డి తిరుమలేష్,యాకుబ్ పాషా, ధరావత్ మంగీలాల్,బొల్లం సోమక్క,మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కవిత తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎంపికైన ప్రైవేట్ ఉద్యోగులు**



రామగుండం నవంబరు 1,( నిజం న్యూస్)పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.పెద్దపల్లి రీజనల్ టాక్స్ సెంటర్ నందు నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువత శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని,ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీ నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన గుర్రాల సింధుజ,పెర్క సాయి సింధు,మినీష ఓడనాలా లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్,రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మండలంలో పర్యటన





బయ్యారం:నవంబర్. 01.(నిజం చెపుతాం)బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఏనుగులు ఐలయ్య తల్లి బతుకమ్మ మరణించగా వారి దశదిన కర్మలకి హాజరై వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.ఏనుగులు ఐలయ్య వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్నిచ్చి వారి అమ్మ కోల్పోయిన బాధనుండి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో తిరిగి అడుగుపెట్టి పార్టీ బలోపేతానికి కృషి అన్నారు.బయ్యారం మండల కేంద్రంలో ఇటీవల కాలంలో అధికార కాంగ్రెస్ పార్టీ రౌడీషీటర్లు అల్లరి మూకల చేతులలో అత్యాయత్న ప్రయత్నం జరిగిన బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి నాయిని శ్రీనివాస్ రెడ్డికి మద్దతు తెలిపారు.దీక్షా శిబిరం నుండి హరిప్రియ మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికార పార్టీ సీనియర్ నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మీద అత్యాయత్నం జరిగి 47 రోజులు కావస్తున్న బయ్యారం మండల పోలీస్ యంత్రాంగం కాలయాపన చేస్తూ కేసును పక్క ద్రోవ పట్టించే విధంగా చేస్తున్నారు.కావున బాధితుడైన నాయిని శ్రీనివాస్ రెడ్డికి తక్షణమే న్యాయం చేసి దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కి తరలించాలని ఆమె కోరారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద చిన్న కేసైనా హుటాహుటిగా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించే పోలీసు యంత్రాంగం ఈ కేసు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.ఇటీవల కురిసిన మొ%శీ%థా తుఫాన్ వలన మున్నేరు పరివాహక ప్రాంతాల పంట పొలాలను సందర్శించారు. రైతులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ పంట పొలాల నుండే జిల్లా యంత్రాంగానికి మండల అధికారులకు ఫోన్లు చేసి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అంచనా వేసి నివేదిక తయారు చేసి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూడాలన్నారు.రైతులకు నేనున్న అని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాతా గణేష్ గంగుల సత్యనారాయణ,బానోతు మురళి కృష్ణ,బానోతు లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న,వజ్జ భద్రయ్య జరుపుల శ్రీనివాస్,ఆంగోత్ శ్రీకాంత్, నాగరాజు,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవనానికి వర్చువల్‌గా శంకుస్థాపన

**- ప్రతి పౌరుడికి న్యాయం అందిచడమే లక్ష్యం.**

**-తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్**

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) నవంబర్ 1: రజ్యాంగంలోని 21 వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్మించ తలపెట్టిన 10 ప్లస్ 2 కోర్ట్ భవనానికి శనివారం వర్చువల్ గా వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్.పి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ గారు ప్రసంగించారు. పౌరిడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్తకు ఉందని వారు తెలిపారు. అంతకుముందు 6 ఇన్ క్లయిన్ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్, జస్టిస్ ఎన్. రాజేశ్వర్ రావు హాజరైయారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్.పి. కిరణ్ ఖరే, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ లు హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందిచదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపథ్యం వున్నా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హైమత్ నగర్‌లో మంచినీటి సమస్యపై కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ వినతిపత్రం

, అంబర్‌పేట్: నవంబర్01( నిజం చెబుతాం )అంబర్పేట్ లో హైమత్ నగర్ ప్రాంతంలో మంచినీటి సరఫరాలో లో ప్రెషర్ కారణంగా గత కొన్ని రోజులుగా స్థానిక బస్తీ ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై అంబర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ వాటర్ వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్ ని వారి కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "హైమత్ నగర్ ప్రజలు తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లో ప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను" అని తెలిపారు.దీనిపై స్పందించిన డీజీఎం విష్ణువర్ధన్ , "సమస్యను పరిశీలించి రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తాం" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి పార్టీ సీనియర్ నాయకులు మోసిన్, అజార్, హైమత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నవంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలించాలి..






**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

– పెద్దపెల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హై స్కూల్ ప్యానెల్ ఉపాధ్యాయ శిక్షణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

రామగుండం నవంబర్ 1, (నిజం న్యూస్)నవంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హై స్కూల్ ఉపాధ్యాయ ప్యానల్ మెంబెర్స్ శిక్షణ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి,10వ తరగతులను పరిశీలించేందుకు 30 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 6 నుంచి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను 30 మంది ఉపాధ్యాయులు తనిఖీ చేసి తరగతి గదులలో బోధన పద్ధతులను పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందని, ఆ నివేదిక ఆధారంగా ఉన్నత తరగతులలో బోధన అంశాల పట్ల ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,అకాడమిక్ మోనిటరింగ్ అధికారి పిఎం షేక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైమరీ మోడల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) మరియు అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ





**పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ నవంబర్ 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంక మల్లారం గ్రామం నందు గల ప్రభుత్వ ప్రైమరీ మోడల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) మరియు అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో స్వతహాగా మాట్లాడి వారి నైపున్యాన్ని పరీక్షించారు.కుశల ప్రశ్నలే కాకుండా సబ్జెక్ట్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి విద్యార్థులు చదువు బాగా ఉంది అని ఇంకా మెరుగుపరచాలని ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకు ప్రతి రోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. స్టోర్ రూమ్ లో గోధుమ పిండి, ఇతర ప్యాకెట్లు తెరిచి ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే వాటిని కలుషితం కాకుండా జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థినులను పలకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజు వారీ దినచర్య గురించి ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఈపీఎఫ్ అంశంపై సమావేశం

జడ్చర్ల నవంబర్1,(నిజం చెపుతాం)మున్సిపల్ కార్మికుల ఈపీఎఫ్ సమస్య పరిష్కరించకుంటే పోరాటానికి సిద్ధం. ఆకుల వెంకటేష్ రాష్ట్ర కార్యదర్శి...శనివారం మునిసిపల్ పట్టణ కమిటీ సమావేశం మున్సిపల్ కార్యాలయం నందు కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షురాలు ఇందిరమ్మ,,రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ పాల్గొని జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు అంశాలు చర్చ చేసినారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2012నుండి 2014 సంవత్సరంవరకు కార్మికుల వేతనాల్లో ఈపీఎఫ్ రూపాయలు కటింగ్ చేసిన ఈపీఎఫ్ నిదికి జమ చేసిన 40 లక్షల రూపాయలు హైదరాబాద్ శాఖకు జమ చేసినట్లు చెబుతున్న అధికారులు మరి కార్మికుల వ్యక్తిగత అకౌంట్లో ఎందుకు వేయడం లేదో ఈ వైఫల్యం ఎవరిదో అని కార్మికులు ఆందోళన చెందుతున్నారు అని మరియు చనిపోయిన 44 మంది కార్మికుల కుటుంబాలకు రావాల్సిన బెనిఫిట్ కూడా 7 మంది కమిషనర్లు బదిలీ వెళ్లిపోయిన కూడా కార్మికులకు న్యాయం జరుగుతా లేదని ఎన్నో మార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన కూడా మార్పు లేదని, ఈపీఎఫ్ హైదరాబాద్ శాఖవారి నుండి జడ్చర్ల మున్సిపాలిటీకి 99 లక్షల పెనాల్టీ విధించినా కూడా, ఇట్టి ప్రజాధనం గత కమిషనర్ల వైఫల్యం మూలంగా ప్రజాధనం పెనాల్టీ రూపంలో చెల్లించినారని, అయినా కార్మికుల ఈపీఎఫ్ వ్యక్తిగత అకౌంట్లో చనిపోయిన కార్మికులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు, మా యొక్క రాష్ట్ర కమిటీ సూచన ప్రకారం రాబోయే రోజుల్లో ఈ యొక్క ఈపీఎఫ్ సమస్య పరిష్కారానికి పోరాటాన్ని ఉదృతం చేయడానికి ఈపీఎఫ్ కార్మికుల అకౌంట్లో సాధించుకోవడానికి ఎంతటి పోరాటానికైనా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశం లో ఉపాధ్యక్షురాలు మరియు సహాయ కార్యదర్శులు, అంజమ్మ, అలివేలు, అరుణ్ కుమార్, రమేషు మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి సర్క్యులర్,జీవోల ప్రకారము డ్రస్సులు, పనిముట్లు, నూనెలు సబ్బులు, ఇతరములు ఇవ్వకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని కూడా ఈ సమావేశంలో చర్చ చేసినారు..

# ,మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలి

**- బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు చామకూరి సునీల్ చిట్టి**

తిరుమలాయపాలెం నవంబర్ 1 నిజం చెబుతాం న్యూస్,, మొంథా తుఫాన్ ప్రభావం తో పంటలు కోల్పోయిన ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు ఒక్కంటికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని బి ఆర్ ఎస్ మండల నాయకులు చామకూరి సునీల్ ( చిట్టి) డిమాండ్ చేశారు మొంథా తుఫాన్ తో భారీగా కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా (వరి పత్తి మిర్చి)తదితర రైతుల పంటలతో పాటు సాధారణ, పేద ప్రజలకు ఇండ్లు, ఆస్తి నష్టం జరిగింది, ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటలను, జరిగిన నష్టాన్ని గుర్తించి తగిన నష్టపరిహారం ఇవ్వాలని టిఆర్ఎస్ మండల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు చామకూరి సునీల్ ( చిట్టి ) మాట్లాడుతూ పత్తి, వరి పంటలు మార్కెట్ కు వస్తున్న తరుణంలోనే తుఫాన్ చాలా నష్టం కలిగించి ప్రకృతి వైపరిత్యంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు తీవ్రంగా నష్టపోయాయని, ఐకేపీ సెంటర్స్ ల్లో పోసిన దాన్యం తడిసి మొలకలేత్తాయని అన్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి మద్దతు ధర చెల్లించాలని అన్నారు. మొంథా తుఫాన్ గాలి వానతో చేతికోచ్చిన పంటలు నేల మట్టం అయ్యాయని పేర్కొన్నారు. నిరుపేదల ఇండ్లు ధ్వంసం అయ్యాయని, లోతట్టు గ్రామాలు నీట మునిగాయని తెలిపారు. అధికారులు నిర్వాసితులను గుర్తించి ఆదుకోవాలని పత్తికి ఎకరానికి 40000 వారికి ఎకరానికి 50వేల రూపాయలు మిర్చికి ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని బి ఆర్ ఎస్ మండల నాయకులు చామకూరి సునీల్ చిట్టి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రక్తదాన శిబిరానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు.

పాలేరు, నెలకొండపల్లి. నవంబర్ 01 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి పట్టణ కేంద్రంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం నేలకొండపల్లి మార్కెట్ యార్డులో జిల్లా పోలీసు యంత్రాంగం ఆదేశాల మేరకు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన నాచేపల్లి గ్రామ ప్రజలకు, యువతీ యువకులకు, గ్రామ పెద్దలు, అయ్యప్ప స్వాములు, ఆటో డ్రైవర్స్, వివిధ వర్గాల ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు. రక్తదానం చేసిన వారికి సహకరించిన వారికి, ఈ కార్యక్రమం ఇంత ఘనంగా విజయవంతం కావడానికి



తోడ్పడిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా నేలకొండపల్లి పోలీస్ తరపున, నాచేపల్లి గ్రామం తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# నేలకొండపల్లిలో ఘనంగా రామబాణం చికెన్ సెంటర్ ప్రారంభోత్సవం

పాలేరు, నేలకొండపల్లి. నవంబర్ 01 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో లక్కం శ్యామ్ మరియు ఉమ మహేశ్వరావు నూతన షాపు నీ "రామబాణం చికెన్ సెంటర్" ను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జెర్రిపోతుల అంజని, జెర్రిపోతుల సత్యనారాయణ, ముఖ్య అతిథులుగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడవర్తి బ్రహ్మం, వంగవీటి నాగేశ్వరరావు, లక్కం కొండలు, మైస శంకర్, సిరికొండ రమేష్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 1 నిజం చెపుతాం మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవలే పరమపదించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని హరీష్ రావు ను శనివారం హైదరాబాద్ లోని వారి నివాసం క్వీన్స్ విల్లాలో పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ కేటీఆర్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాయ ప్రవీణ్ గంధమల్ల బాలరాజు పొట్ట వినోద్ కుమార్ చౌడబోయిన రాజు ముదిరాజ్ తదితరులు పాలొన్నారు



# చర్ల పల్లిలో సీసీ రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన నేమూరి మహేష్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 1 నిజం చెపుతాం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్ల పల్లి గ్రామంలో బంగారు మైసమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్ పనులను పరిశీలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నాడు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యాదయ్య లక్ష్మయ్య బాబు రాములు అనిల్ కుమార్, బాల కృష్ణ శ్రీనివాస్ భాను వంశీ తదితరులు పాల్గొన్నారు.



# సాకేత్ గేటెడ్ కమ్యూనిటీ ఓనర్స్, రెసిడెంట్స్ ఆవేదన




సోమాజిగూడ, నవంబర్ 1(నిజం చెప్తాం): గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవల్లిలో గత పద్నాలుగు సంవత్సరాల క్రితం ప్రారంభమై 2022 న పూర్తి కావలసిన సాకేత్ భూసత్వ గేటెడ్ కమ్యూనిటీ ఇప్పటికీ పూర్తి కాక, కనీస సదుపాయాల కల్పన లేక ఇబ్బందులు పడుతున్నామని కమ్యూనిటీ రెసిడెంట్స్, ఓనర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమ్యూనిటీ ప్రతినిధులు మాట్లాడుతూ జూన్ 2022 కల్లా ఈ ప్రాజెక్ట్ పూర్తి కావలసి ఉండగా యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల నేటి వరకు కనీస అవసరాలైన క్లబ్ హౌజ్ కట్టలేదని, ఎస్ టి పి ల నిర్మాణం అతీగతి లేదన్నారు.ఓవర్ హెడ్ ట్యాంకు కట్టలేదని, బి టి రోడ్డు వెయ్యలేదని, హెచ్ ఎం డి ఎ అనుమతి ఉన్న ప్రహరీ గోడలను కూల్చి పక్కన ఉన్న ప్లాట్లతో తమ కమ్యూనిటీ స్థలాన్ని కలిపే ప్రయత్నం బిల్డర్ చేస్తున్నాడని తెలిపారు.ఇదే విషయమై మూడు సంవత్సరాలనుండి హెచ్ ఎం డి ఎ చుట్టూ తిరుగుతున్నామని, ఎన్నో ఫిర్యాదులు చేసినా అక్కడ నుండి ఎటువంటి సమాధానం లేదన్నారు.డెడ్ లైన్ పూర్తయ్యి మూడేళ్లు గడిచాయని, ఈ అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని తెలిపారు.బ్రోచర్ లలో అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు ఎటువంటి వసతులు కల్పించని బిల్డర్ లపై చర్యలు తీసుకొని తమకు పూర్తి ప్లాట్లను అందేలా చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కి చెందిన ప్రదీప్,వెంకటేశ్వర్లు, సతీష్, రవికుమార్ లతో పాటు పలువురు రెసిడెంట్స్, ఓనర్లు పాల్గొన్నారు.

# మధిర లోతట్టు ప్రాంతాల వరద ముంపు శాశ్వత పరిష్కారానికి చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో సత్వరమే పూర్తి చేయాలి**
**అంబరుపేట పెద్ద చెరువు కు సంరక్షణ కాల్వర్టర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు**
**డిప్యూటీ సీఎం ఆదేశం మేరకు మధిర లోతట్టు వరద ముంపు ప్రాంతాలు హనుమాన్ నగర్, ముస్లిం కాలనీలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

మధిర నవంబర్ 1 నిజం చెపుతాం వర్ష ప్రభావంతో వరద చేరే లోతట్టు ప్రాంతాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు మధిర పట్టణం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వర్షం కురిసినప్పుడు జలమయం అయ్యే కాలనీలు, వరద ఇబ్బంది పడే లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. మధిర మున్సిపాలిటీలోని హనుమాన్ నగర్, ముస్లిం కాలనీ లను క్షేత్రస్థాయిలో కాలినడకన తిరిగుతూ వరద ప్రభావ పరిస్థితులను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల వరద ముంపుకు శాశ్వతంగా సమస్యలు పరిష్కారానికి టౌన్ మ్యాప్ లను పరిశీలిస్తూ అధికారులకు అదేశాలు ఇచ్చారు. స్థానిక ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, వర్షం తో జరిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్టామ్ వాటర్ డ్రెయిన్లు, రోడ్డు వెడల్పు పెంచాలని ప్రజలందరూ దీనికి సహకరిస్తే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తారని తెలిపారు.అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఆర్%డ%బీ, మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులు, శానిటేషన్, వరద లోతట్టు ప్రాంతాల పరిరక్షణ పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధిర పెద్ద చెరువు బ్యాక్ వాటర్ ప్రభావం వలన లోతట్టు ప్రాంతాల వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలని, రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మధిర పెద్ద చెరువు ట్యాంకుల ఏర్పాటు, పటిష్ట కాల్వర్టర్ల నిర్మాణం స్టామ్ వాటర్ సైడ్ డైన్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను సమీక్షించారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్ డిఇ నాగబ్రహ్మం, ఆర్%డ%బీ డిఇ శంకర్, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి లేని అక్రమముగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

డిండి నవంబర్ 1, నిజంచెపుతాం డిండి మండలములో డిండి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నెంబర్స్ లేనటువంటి మూడు (3)టాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు డిండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్ బాలకృష్ణ వెల్లడించారు ఈ కేసును సంబంధించి స్టేషన్ హౌస్ ఆఫీసర్ అందించిన వివరాల ప్రకారం నేడు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా డిండి వాగు నుండి 3 ఇసుక టాక్టర్లను ప్రతాప్ నగర్ గ్రామము వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని టాక్టర్లను మరియు ట్రాలీలను స్వాధీనం చేసుకున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ మాట్లాడుతూ ఎవరైనా అనుమతి లేకుండా



అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.

# వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలి.

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01 ( నిజం చెపుతాం)జిల్లాలో వ్యవసాయ అనుబంధాల రంగాల అభివృద్ధికి పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలు పై వ్యవసాయ, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, హార్టికల్చర్, మత్స్య శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఆయా రంగాల ఉత్పాదకతలను పెంచేలా అన్ని పారామిటర్స్ కూడిన డాక్యుమెంటేషన్ కు అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఈ పథకం అమలు కోసం మన జిల్లాకు కేంద్రం నుంచి ఓ ప్రత్యేక ( ఐ ఏ ఎస్)అధికారి వస్తున్నారని, అందరూ తమ తమ శాఖల పూర్తి



వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, అధికారులు సాయిబాబా,జాన్ సుధాకర్, రహమాన్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు. ఎస్పీ డాక్టర్ వినీత్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01 ( నిజం చెపుతాం)శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా నవంబర్ 30 వరకు నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ నవంబర్ 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ సభలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు చేపట్ట రాదని ఎస్పీ తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేస్తామని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. ర్యాలీలు, బహిరంగ సభ కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.




# ఉపాధి హామీ అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

నాగారం నవంబర్ 01. నిజం చెపుతాం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూర్యాపేట అడిషనల్ పీడీ శిరీష అన్నారు. శనివారం మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలని అన్నారు. దేశం లో పేదరిక నిర్మూలనకోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక తనిఖీలలో అవకతవకలకు పాల్పడినారని మండిపడ్డారు.రికార్డ్ లు సక్రమంగా లేకపోవడంతో బిల్లులు చెల్లింపుల లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ లకు పంచాయతీ కార్యదర్శి జరిమానా విధించారు.పని లో పురోగతి సాధించాక పోతే వేటు తప్పదు అని అన్నారు. షెడ్ల నిర్మాణం చేపట్టక ముందే బిల్లులు మంజూరు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను రికవరీ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో పరిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మొక్కల పెంపకాలలో తగు జాగ్రత్తలు తీసుకొని మొక్కల సంరక్షణకు కాపాలధారులను ఎంపిక చేయాలని సూచించారు



## మరో కొత్త ప్రాజెక్టులోకి అదితి ఎంట్రీ

స్టార్ డైరెక్టర్ శంకర్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది అదితి శంకర్. 'విరుమాన్' చిత్రంతో కథానాయకిగా పరిచయమైంది. ఇటీవల తెలుగులో బెల్లకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి 'భైరవం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం అర్జున్‌దాస్‌కు జోడీగా ఓ సినిమాలో నటిస్తోంది. దర్శకుడు అరివళగన్ తెరకెక్కిస్తున్న మరో మహిళా ప్రాధాన్య చిత్రంలోనూ అదితి లీడ్ రోల్ చేస్తోంది. తాజాగా మరో కొత్త ప్రాజెక్టులోకి అడుగుపెట్టింది.మారి సెల్వరాజ్ బైసన్ కాలమాదన్ చిత్రానికి సంగీతం అందించిన నివాస్ కే ప్రసన్న ఈ చిత్రంలో నటిస్తు న్నారు. స్టోన్ బ్రూక్స్ ఫిల్మ్స్ ఈ ప్రాజెక్ట్‌కు మద్దతు ఇస్తోంది. ఈ విషయాన్ని నిర్మాతలు ఇటీవలే ప్రకటించారు. తాజాగా అదితి తాను ఈ ప్రాజెక్టులో భాగమైన విషయాన్ని తెలియజేస్తూ తన ఇన్‌స్టాలో ఒక ఫోటోను షేర్ చేసింది. 'మన రాత రాసి జీవితాలను నిర్ణయించే విధి మన ఇద్దరికీ ఒకటేనా?' అంటూ క్యాప్షన్ కూడా ఇచ్చింది.ఈ ఒక్క ఫోటోతో సోషల్‌మీడియాలో అదితి కొత్త సినిమాపై ఆసక్తికర చర్చ మొదలైంది. గతంలో జాడా (2019) చిత్రానికి దర్శకత్వం వహించిన కుమారన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

# నిజం నేనే.. ఇజం నేనే..




స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న ద్విభాషా చిత్రం 'కాంత'. 1950 మద్రాస్, సినిమా గోల్డెన్ ఏజ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న పీరియాడికల్ డ్రామా ఇది. ఈ చిత్రానికి సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా సముద్రఖని కీలక పాత్రలో నటిస్తున్నారు. దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సంయుక్తగా నిర్మిస్తున్న ఈ సినిమా నవంబర్ 14 థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం నుంచి మేకర్స్ 'రేజ్ ఆఫ్ కాంత' పేరుతో ర్యాప్ ఆంథమ్‌ను గురువారం విడుదల చేశారు. హీరో రోల్ ఎలా ఉంటుందో తెలియజేసే ఈ సాంగ్‌ను ఝాను చాంతర్ స్వరపర్చగా, సిద్ధార్థ్ బస్రూర్ పాడారు. 'నిజం నేనే ఇజం నేనే.. పడిపడి లేచె అలల తల పొగరుని.. నిశి నేనే శశి నేనే.. పిడుగు పడిన పడనే పడదు వెనకడుగు' అంటూ సాగుతున్న ఈ గీతానికి తమిళ సాహిత్యాన్ని యోగి బీ, దేవిడ్ అందించగా.. ఇంగ్లిష్ లిరిక్స్‌ను లూనార్ పంక్, తెలుగు సాహిత్యాన్ని అభినవ కవి అందించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: డానీ సాంచెజ్ లోపెజ్‌బీ ఆర్ట్: థా రామలింగంబీ ఎడిటర్: లెవెలిన్ ఆంథోనీ గోన్సాల్వెస్.

# ప్రతి ఇంటా జరిగే కథతో ఇట్లు మీ ఎదవ

త్రినాథ్ కటారి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఇట్లు మీ ఎదవ'. 'వెయేళ్లు ధర్మంగా వర్ధిల్లు' అనేది ట్యాగ్‌లైన్. ఈ సినిమాను సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బళ్లారి శంకర్ నిర్మిస్తున్నారు. సాహితీ అవంచ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా టైటిల్ గ్లింప్స్, సాంగ్‌కి మంచి స్పందన వచ్చింది. శుక్రవారం మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో, దర్శకుడు త్రినాథ్ కటారి మాట్లాడుతూ.. "ఒక మంచి సినిమా చేశాం. చాలా మంది సీనియర్లు ఇందులో నటిస్తున్నారు. అందరూ బాగా సపోర్ట్ చేశారు. ఎవరూ నన్ను కొత్తవాడిలా చూడలేదు. ఈ సినిమాకు కథే హీరో. ఇందులో నేను ఎదవ అని ఒక క్యారెక్టర్ చేశాను. ఇది ఒక తండ్రీకొడుకుల కథ, తండ్రీకూతుళ్ల కథ, ఒక అమ్మాయి అబ్బాయి కథ.. ఇలా వీళ్లందరి మధ్య ఉండే లవ్‌స్టోరీ" అన్నారు.సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ మాట్లాడుతూ.. "ఈ సినిమా కథ విన్నాను. అప్పుడే హిట్ వైబ్ వచ్చింది. నాకు బాపు సినిమా చేసే అవకాశం లేకుండాపోయింది. ఈ సినిమా చేస్తే ఆ కోరిక తీరుతుందని ఫీలింగ్ వచ్చింది. ఈ సినిమాకు త్రినాథ్ ఎంతో అంకితభావంతో పనిచేశారు. ఈ టైటిల్ నేనే పెట్టాను. ఇంతకంటే మంచి టైటిల్ మరొకటి లేదనిపించింది. ఇది యూత్ అందరికీ బాగా నచ్చుతుంది. యువత తమ తల్లిదండ్రులను కూడా తీసుకెళ్లి చూపించే సినిమా అవుతుంది.



# కన్నొదిలి.. కలనొదిలి..



అల్లరి నరేశ్ హీరోగా నటిస్తున్న థ్రిల్లర్ మూవీ '12 ఏ రైల్వే కాలనీ'. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. 'పొలిమేర' సిరీస్‌తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయనే ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్‌కుమార్, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది.ఈ నేపథ్యంలో టీమ్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభిస్తూ శుక్రవారం ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ 'కన్నొదిలి కలనొదిలి'ని విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ గీతాన్ని హేషమ్ అబ్దుల్ వహాబ్ ఆలపించగా, దేవ్ పవార్ సాహిత్యం అందించారు. ఈ పాటలో అల్లరి నరేశ్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల మధ్య కెమిస్ట్రీ లవ్లీగా ఉంది. ఈ చిత్రానికి డీవోపీ: కుశేందర్ రమేశ్‌రెడ్డిబీ సంగీతం: భీమ్స్ సిసిరోలియోబీ ఎడిటర్, డైరెక్టర్: నాని కాసరగడ్డ.

## రొమాంటిక్.. థ్రిల్లింగ్.. అగ్లీ స్టోరీ

నందు, అవికా గోర్ జంటగా నటిస్తున్న కొత్తి చిత్రం 'అగ్లీ స్టోరీ'. ప్రణవ స్వరూప్ దర్శకత్వంలో రియా జియా ప్రొడక్షన్స్ పతాకంపై సీహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవితేజ మహాదాస్యం, శివాజీరాజా, ప్రజ్ఞా నయన్ ముఖ్యపాత్రలో నటిస్తు న్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ గ్లింప్స్, టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు.నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు తెలిపారు. రొమాంటిక్ థ్రిల్లర్ జోనర్‌లో రానున్న ఈ చిత్రానికి కెమెరా: శ్రీసాయికుమార్ దారాబీ సంగీతం: శ్రవణ్ భరద్వాజ్‌బీ ఎడిటింగ్: శ్రీకాంత్ పట్నాయక్‌బీ ఆర్ట్: విఠల్ కోసనంబీ నిర్మాతలు: సుభాషిణి, కొండా లక్ష్మణ్‌బీ కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: ప్రణవ స్వరూప్.





## కామెంట్ వెనుక కహానీ అదేనా?

ఇటీవలే 'తెలుసు కదా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది రాశి ఖన్నా. సిద్దు జొన్నలగడ్డ హీరోగా రూపొందిన ఈ సినిమాలో రాశి ఖన్నా, శ్రీనిధిశెట్టి కథానాయికలుగా నటించారు. ఈ చిత్రం అక్టోబర్ 17న విడుదలై, మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఈ సినిమాలో మంచి నటనతో ఆకట్టుకున్న రాశి ఖన్నా ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా తన లవ్ లైఫ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను రెండుసార్లు ప్రేమలో పడ్డానని, అందులో ఒకటి సినిమా ల్లోకి రాకముందు అని చెప్పింది.రెండోది ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాతేనని స్పష్టం చేసింది ఢిల్లీ సుందరి. కానీ, తాను ప్రస్తుతం రిలేషన్‌షిప్‌లో ఉన్నానా..? లేనా? అనేది చెప్పలేనన్న ది. అయితే, రాశి మాటలను బట్టి ప్రస్తుతం ఆమె ఎవరితోనో ప్రేమలో ఉన్నట్ట నిపిస్తోందంటున్నవారే ఎక్కువ. ఇదిలావుంటే, తాజాగా తన ఇన్‌స్టా స్టోరీలో రాశి ఒక ఫొటో షేర్ చేసింది. అందులో ఆమె ఒక వ్యక్తిని కౌగిలించుకుని ఉంది. అది ఎవరు అనేది మాత్రం ముఖం కనిపించడం లేదు. ఆ ఫొటోకు 'కౌగిలించుకుంటే ఈ ప్రపంచం సున్నితంగా కనిపిస్తుంది' అని వ్యాఖ్యను జోడించింది రాశి.దీంతో ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. రాశి ఈ ఫొటోను పంచుకోవటం ద్వారా తన రిలేషన్‌షిప్ గురించి పరోక్షంగా హింట్ ఇచ్చేసిందంటున్నారు నెటిజన్లు.

# మహాకాళి..భూమిశెట్టి

హనుమాన్ సినిమాతో సూపర్ హీరో జానర్‌ను మరోస్థాయికి తీసుకెళ్లారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఆర్‌కేడీ స్టూడియోస్‌తో కలిసి ఇప్పుడు కొత్త చిత్రం 'మహాకాళి'తో రానున్నారు. ప్రశాంత్ వర్మ కాన్సెప్ట్‌తో పూజ కొల్లూరు దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది సినిమా. ఆర్‌పీకే దుగ్గల్, రివాజ్ రమేశ్ దుగ్గల్ నిర్మిస్తున్నారు. సాధారణంగా నాన్-స్టార్ సినిమాలకు భారీ బడ్జెట్ వెచ్చించేందుకు నిర్మాతలు ఆలోచిస్తారు. కానీ, మహాకాళి టీమ్ ఖర్చు విషయంలో సాహసం చేస్తోంది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్స్‌లో ప్రస్తుతం చిత్రీకరణ జరుపుతున్నారు. ఈ సినిమా ఇప్పటికే 50 శాతానికి పైగా షూట్ పూర్తిచేసుకుంది. ఇదిలావుండగా, మేకర్స్ తాజాగా ఈ సినిమా లీడ్ ఫేస్‌ను పరిచయం చేశారు. కన్నడ భామ భూమిశెట్టి ప్రధాన పాత్రలో కనిపించనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఆమె లుక్ ఆశ్చర్యపరుస్తోంది.

